జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 26, ఆగస్టు 2023 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## రూ.861 కోట్లతో చేపట్టిన పాత్ హోల్ ఫ్రీ రోడ్ల నిర్మాణం సంక్రాంతి నాటికి పూర్తి

- 1307 కి.మీ పొడవైన 18 స్టేట్ హైవేలను పిపిపి పద్ధతిలో నిర్మించేందుకు నిర్ణయం
- నరేగా నిధులతో గ్రామాల్లో 13 వేల కి.మీ అంతర్గత రోడ్లు నిర్మాణం
- ఆర్ అండ్ బి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష



**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో రూ.861 కోట్లతో చేపట్టిన గుంతలు లేని రోడ్లు కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. నవంబర్ 2వ తేదీన అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి ఈ పనులను ప్రారంభించారు. ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తి కావాలని సిఎం ఆదేశించారు. మొక్కుబడిగా పనులు చేస్తే సహించేది లేదని....పూర్తి నాణ్యతతో రోడ్ల మరమ్మతులు జరగాలని సీఎం సూచించారు. నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ప్రైవేటు సంస్థల ద్వారా రోడ్ల నాణ్యతపై నివేదికలు తెప్పించాలని సూచించారు. ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేలా రోడ్ల మరమ్మతులు సమగ్రంగా జరగాలని సిఎం అన్నారు. మిగతా.. 2లో

ప్రేమ పావురాలు

# సత్తిసారును సాగనంపారోచ్!

- ఆర్థికశాఖ మాజీ కార్యదర్శి సత్యనారాయణ రూటే వేరప్పా
- విజిలెన్స్, డీఓపీటీ విచారణ ఉన్నా బేఫికర్
- నేను వెళ్లిపోతున్నానంటూ లేఖ ఇచ్చి ఢిల్లీకి జంప్
- డిప్యుటేషన్ అయిపోయిందని లేఖ ఇచ్చి నిష్క్రమణ
- తాజాగా ఆయనపై డిఓపీటీకి ఎంపి సీఎం రమేష్ ఫిర్యాదు
- ఆ ఇద్దరు ఐఏఎస్‌లే క్షేమంగా పంపించేశారట
- సీఎంఓలో ఒక కీలక అధికారి అభయం?
- సీఎస్ అడ్డుకున్నా సత్తెన్నను సాగనంపిన సీఎంఓ పెద్దాఫీసరు
- మొన్న విజయ్‌కుమార్‌రెడ్డి.. వాసుదేవరెడ్డి.. రామకృష్ణ.. నిన్న సత్యనారాయణ
- ధర్మారెడ్డిని వదిలేసినట్లేనా?
- వాసుదేవరెడ్డి ఉన్నారా? పారిపోయారా?
- స్వేచ్ఛగా ఎగిరిపోతున్న 'ఆఫీసరు పావురాలు'
- విచారణ విజయవంతంగా అటకెక్కుతున్న వైనం
- వారికి అభయమిస్తున్న అదృశ్య శక్తులెవరు?
- ఇలాగైతే ఇక కూటమికి భయపడేదెవరు?
- కూటమిలో అసంతృప్తి కల్లోలం

మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)







జగన్ జమానాలో ఆకాశమే హద్దుగా జగనన్న అండతో రెచ్చిపోయి.. అడ్డదారులు తొక్కిన ఐఏఎస్ అధికారులు, కూటమి సర్కారు వచ్చిన తర్వాత కూడా ఏమాత్రం భయపడకుండా కేంద్ర సర్వీసులకు వెళ్లిపోతున్నారు. కూటమి సర్కారుతో తమకు ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న సదరు అధికారులపై.. అటు కూటమి సర్కారు కూడా కొరడ ఝుళిపించలేక, చేతులెత్తేస్తున్న వైనం, కూటమిలో అసంతృప్తి కల్లోలానికి కారణమవుతోంది. ఫలితంగా ప్రభుత్వంలో ఎన్ని అడ్డగోలు పనులు చేసినా శిక్షలు ఉండవన్న సంకేతాన్ని మిగిలిన అధికారులకు విజయవంతంగా పంపిస్తున్నట్లయింది.

జగన్ ఐదేళ్ల కాలంలో సచివాలయం బ్లాక్ నుంచి.. గ్రామాల్లో మంచినీటి ట్యాంకర్లు, గ్రామ సచివాలయ భవనాలను సైతం అవలీలగా తాకట్టుపెట్టి, అప్పులు తెచ్చిన నాటి ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ వైభవం గురించి ఎంత చెప్పినా తక్కువే. అసలు నిజానికి సత్తెన్న సారుకు గత టీడీపీ హయాంలోనే, అభిమానంతో 'కాపు'కాసింది ఇప్పటి ఓ మంత్రిగారే. రైల్వేస్ నుంచి ఆయనను డెప్యుటేషన్ మీద తీసుకువచ్చింది ఆ మంత్రిగారే. తమ వారికి 'కాపు' కాయడంలో సిద్ధహస్తుడైన ఆ మంత్రి కార్యాలయంలో, మెజారిటీ సిబ్బంది వారే కనిపిస్తుంటారన్న ప్రచారం ఉంది. ఈ మధ్య తన శాఖలో వివిధ ఆరోపణలున్న ఐఏఎస్ అధికారికి 'కాపు'కాసి, ఏరి కోరి మరీ ఆయనను నియమించుకున్నారన్న ప్రచారం లేకపోలేదు. అది వేరే విషయం.

జగన్ జమానాలో ఆర్థిక శాఖను వెలిగించిన సత్యనారాయణపై, కూటమి నేతలు లెక్కలేనన్ని ఆరోపణలు కురిపించారు. మొదట వచ్చిన వారికి కాకుండా, నాటి సీఎంఓ కార్యదర్శి ధనంజయరెడ్డి చెప్పిన వారికే బిల్లులు ఇస్తున్నారని కూటమి విరుచుకుపడింది. 14 శాతం కమిషన్లు తీసుకుని బిల్లులు ఇస్తున్నారని ఆరోపించింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సత్యనారాయణను తప్పించి, ఆయనపై విచారణ నిర్వహించి జైలుకు పంపిస్తారన్న ప్రచారం-అంచనాలు కూటమి వర్గాల్లో ఉధృతంగా సాగాయి.

అటు సత్తెన్న సారు కూడా.. ఇక తాను ఇక్కడ ఉంటే ప్రమాదమని భావించి, తన మాతృశాఖకు వెళ్లే ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకపోయినా మాతృశాఖకు వెళ్లిన ఆయనకు.. మీ ప్రభుత్వం నుంచి రిలీవింగ్ ఆర్డరు తెచ్చుకోమని అక్కడి అధికారులు చెప్పడంతో, విధి లేక వెనక్కి వచ్చారు. అయితే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, ఆయనపై చర్యల కొరడా ఝుళిపించడానికి బదులు.. 'సత్తిసారు లేకపోతే ఆర్థికశాఖలో నిమిషం జరగదు. ఆయన లేకపోతే జీతాలు ఎలా ఇస్తాం. సారు చక్కదిద్దాల్సిన పనులు చాలా ఉన్నాయ'ని ఆయన ఘనత గురించి గొప్పగా చెప్పడంతో... సారును అక్కడే కొనసాగించారు. కాకపోతే ముఖ్యకార్యదర్శి ఓఎస్డీగా హోదా మార్చారు.

మిగిలినదంతా సేమ్ టు సేమ్. ఆర్థికశాఖలో ఆయన హవా ఏమాత్రం తగ్గలేదు. ఆ శాఖ 'పెద్దాఫీసరు' కూడా, సత్తిసారుకు బాగా అనుభవం ఉండటంతో అంతా ఆయనపైనే వదిలేశారు. ఆ క్రమంలోనే పులివెందులలో వైసీపీ కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు క్లియర్ చేశారు. నిజానికి అంతకుముందు.. ఆ పెండింగ్ బిల్లుల కోసమే, జగన్‌ను పులివెందులలో కాంట్రాక్టర్లు నిలదీశారు. ఆ తర్వాతనే అన్ని పెండింగ్ బిల్లులు క్లియరవడం విశేషం. వాటి విలువ 86 కోట్లు. ఒక విడత బిల్లులు క్లియర్ చేశారన్న వార్త.. మీడియాకు పొక్కిన తర్వాత, టీడీపీ సోషల్‌మీడియా సైన్యం ప్రభుత్వ అసమర్థతపై విరుచుకుపడింది. ఆ తర్వాతయినా జాగ్రత్తపడాల్సింది పోయి, రెండోవిడతలో వైసీపీ కాంట్రాక్టర్లకు మిగతా.. 2లో





## ఆ ఎంపీల రాజీనామా ఆమోదం

**ఢిల్లీ,మహానాడు:** రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆరుగురు సభ్యుల రాజీనామాను ఆమోదించినట్లు ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ తెలిపారు. మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్ రావు యాదవ్, సుజిత్ కుమార్, జవహార్ సర్కార్, ఆర్. కృష్ణయ్య, కిషన్ లాల్ పవార్ లు చేసిన రాజీనామాలను ఆమోదించినట్లు సభకు తెలిపారు.







- సోలార్ విద్యుత్ ఉత్పత్తితో వినియోగదారుడు అదనంగా ఆదాయం పొందే అవకాశం
- కేంద్ర కార్యక్రమాలైన పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా గరిష్ట లబ్ధి పొందాలి
- ప్రతి ప్రభుత్వ కార్యక్రమం విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రంగా మార్చాలి:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాష్ట్రంలో సౌరవిద్యుత్‌కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష





## ప్రతి ఇళ్లూ, కార్యాలయం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి

**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలోని ప్రతీ ఇళ్లూ, ప్రతీ కార్యాలయం సౌరశక్తిని ఒడిసిపట్టి విద్యుత్ ఉత్పత్తి - వినియోగంలో స్వావలంభన సాధించే దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మిగతా.. 2లో



# వీడు పచ్చి లంగా..

## తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడు...

- మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారు
- రేవంత్‌ని ఊరురా ఉరికిచ్చి కొట్టే బాధ్యత మీదే
- బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు
- సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డిపై ప్రజలు తిరగబడుతున్నారు
- 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదు
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా?
- మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది
- బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు...బంజారా రాష్ట్ర సమితి
- లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా

మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ మహాధర్నాలో రేవంత్‌పై విరుచుకుపడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మహబూబాబాద్,మహానాడు:** 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైంది. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్దమైంది. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లో లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలి. అక్కడ ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు. వారి భూము లను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం మిగతా.. 2లో



03

జైలుకెళ్లినా కేటీఆర్ సీఎం కాలేడు



04

అదానితో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటి రేవంత్ రెడ్డి?



06

ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ హయాంలోనే బీసీలకు న్యాయం



08

మధ్యలో అదానీ ఎందుకు వచ్చాడు?


## దేవాలయాలు పిక్నిక్ స్పాట్స్‌లా మారాయి

- రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- హెరిటేజ్ ప్రాంతాలను గుర్తించి, కాపాడేలా చర్యలు
- ఆలయాల పవిత్రత కాపాడేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు
- రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల విశిష్టత ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రచార కార్యక్రమాలు
- పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం
- సమావేశంలో పాల్గొన్న దేవాదాయ ధర్మాదాయ, పర్యటక, ఆర్. అండ్ బి. శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు

3లో..

## అదానీ నీ వంద కోట్లు మాకొద్దు

- జమ చేయవద్దని లేఖ రాశాం
- ఆయన ఒక సైకో రామ్
- అదానీ ఫ్లైట్‌లో ఆడంబరంగా తిరిగింది వాళ్లు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:** అదానీ నుంచి నిధులు స్వీకరించారని రాష్ట్ర ప్రభుత్వంపై కొందరు ఆరోపణలు చేస్తున్నారు. చట్టబద్ధంగా ఏదైనా అంశంలో పెట్టుబడులు పెట్టేందుకు అందరికీ అవకాశాలు ఇవ్వాలనేది నిబంధన. నిబంధనల మేరకు టెండర్లను దక్కించుకున్న ఏ సంస్థలకైనా, పెట్టుబడులకు అవకాశం ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టంగా వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాటు చేసిన స్కిల్స్ యూనివర్సిటీ కోసం, కార్పస్ ఫండ్ కింద పలు కంపెనీలు నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. అందులో భాగంగా అదానీ కూడా రూ.100 కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటి వరకు ఆదానీతో సహా ఏ సంస్థ నుంచి తెలంగాణ ప్రభుత్వం ఫండ్ తీసుకోలేదు. జరుగుతున్న వివాదాల నేపథ్యంలో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లు స్వీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 26, ఆగస్టు 2023 ‖

## శ్రీశైలం-హైదరాబాద్ హైవే రద్దీ పరిష్కారానికి చర్యలు

◆ సీఎం చంద్రబాబు



అమరావతి,మహానాడు:
శ్రీశైలం–హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, శ్రీశైలం ఘాట్ రోడ్డుతో పాటు దేవాలయానికి వెళ్లే మార్గాల్లో రద్దీని చక్కదిద్దాలని సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రాకపోకలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శాశ్వత పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేపట్టాలని అధికారులకు నిర్దేశించారు.

కార్తీక మాసం కావడంతో వేలాదిగా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వస్తున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యను స్వయంగా పరిశీలించి, పరిష్కార మార్గానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ, ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. అవసరమైతే పొరుగు రాష్ట్ర అధికారులతో సమస్యపై చర్చించి, సమన్వయంతో భక్తుల ఇబ్బందులను తొలిగించాలన్నారు.

## రూ.861 కోట్లతో చేపట్టిన పాత్ హెూల్ ఫ్రీ రోడ్ల నిర్మాణం సంక్రాంతి నాటికి పూర్తి

మొదటి పేజీ తరువాయి..
20 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చి బాగు చేసే పనులు జరుగుతున్నాయి. సచివాలయంలో సోమవారం జరిగిన సమీక్షలో ఈ పనుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో మొత్తం 45,378 కి.మీ ఆర్ అండ్ బి రోడ్ నెట్ వర్క్ ఉండగా...అందులో 22,299 వేల కి.మీ మేర మరమ్మతులు చేయాల్సి ఉందని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.861 కోట్లతో ముమ్మరంగా మరమ్మతులు చేస్తున్నామని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 1,991 కి.మీ మేర రోడ్లపై గుంతలు పూడ్చినట్లు అధికారులు వివరించారు. మరోవైపు 1,447 కి.మీ మేర రోడ్లు రిపేర్ చేయలేని స్థితిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటి స్థానంలో పూర్తిగా కొత్త రోడ్లు నిర్మించాల్సి ఉందని.....వీటికి రూ.581 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలపగా...ఆ నిధులు కూడా రానున్న రోజుల్లో మంజూరు చేస్తామని సిఎం తెలిపారు. 23,521 కి.మీ లో జంగిల్ క్లియరెన్స్ చేయాల్సి ఉందని....వీటికి రూ.33 కోట్లు ఖర్చు అవుతుందని....ఈ పనులు కూడా రానున్న రోజుల్లో చేపడతాం అని అధికారులు తెలిపారు.

### పిపిపి పద్దతిలో స్టేట్ హైవేలు

రాష్ట్రంలో మొత్తం 12,653 రాష్ట్ర హైవేలు ఉన్నాయని...వీటిలో 10,200 కి.మీ మేర పీపీపీ పద్దతిలో నిర్మాణం చేపట్టవచ్చని అంచనాకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా పీపీపీ పద్దతిలో రోడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్ల అధికారులు వివరించారు. రాష్ట్రంలో మొదటి ఫేజ్ కింద 18 రోడ్లను 1,307 కి.మీ మేర పిపిపి పద్దతిలో నిర్మించేందుకు నిర్ణయించారు. వీటికి డిపిఆర్ లు తయారు చేసి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సీఎం అన్నారు. పిపిపి మోడల్ లో DBFOT (design, build, finance, operate and transfer), BOT( buit operative transfer), HAM( hybrid annuity modal), TOT(toll, operate and transfer), ఠామీ (operate maintain and transfer) వంటి విధానాల ద్వారా ఈ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.

ఆ విధానంలో చిలకలపాలెం–రామభద్రపురం–రాయగడ, విజయ నగరం–పాలకొండ, కళింగపట్నం–శ్రీకాకుళం–పార్వతీపురం, భీమునిపట్నం –నర్సీపట్నం, కాకినాడ–జొన్నాడ, కాకినాడ–రాజమహేంద్రవరం కెనాల్, ఏలూరు–మేడిశెట్టివారిపాలెం, నర్సాపురం–అశ్వారావుపేట, ఏలూరు–జంగారెడ్డిగూడెం, గుంటూరు–పర్చూరు, గుంటూరు–బాపట్ల, మంగళగిరి–తెనాలి–నారా కోడూరు, బేస్తవారిపేట–ఒంగోలు, రాజంపేట –గూడూరు, ప్యాపిలి–బనగానపల్లి, దామాజీ పల్లి–తాడిపత్రి, జమ్మలమడుగు – కొలిమిగుండ్ల, సోమందేపల్లి–హిందూపురం–తూముకుంట మధ్య మొత్తం 1,307 కి.మీ మేర పిపిపి విధానంలో రోడ్లు నిర్మించనున్నారు.

నేషనల్ హైవేలలో ఎలా అయితే పీపీపీ పద్దతికి ప్రజలు ఆమోదం తెలిపారో....మంచి రోడ్లు అందుబాటులోకి తెస్తే....స్టేట్ హైవేల విషయంలో కూడా అటువంటి స్పందనే వస్తుందని సిఎం అన్నారు. అయితే ఈ రోడ్లపై టోల్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లతో పాటు ఇంకా ఎవరికి మినహాయింపు ఇవ్వాలనేది కూడా చర్చించాలని చెప్పారు.

కేవలం భారీ వాహనాలు, ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు మాత్రమే రుసుము వసూలు చేసే విధానంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు. ప్రజలపై భారం వేయకుండా.....రోడ్ల నిర్మాణ సంస్థలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ప్రభుత్వం చెల్లిస్తుందని సిఎం అన్నారు. మంచి రోడ్లు, ప్రజలకు రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని సిఎం చంద్రబాబు అన్నారు.

### ఎన్ డిబి పనులు వేగవంతం

రాష్ట్రంలో న్యూ డెవలెప్మెంట్ బ్యాంక్ ఆర్థిక సాయంతో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని సిఎం సూచించారు. ఈ ప్రాజెక్టు కింద చేపట్టిన ఫేజ్ 1 పనుల్లో 666 కి.మీ మాత్రమే పూర్తి అయ్యాయని.....ఇవి మొత్తం పనుల్లో 26 శాతం మాత్రమే అని అధికారులు వివరించారు.

మొదటి ఫేజ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని సిఎం అధికారులకు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామాల్లో ఉన్న అంతర్గత రోడ్ల పరిస్థితిపై కూడా సిఎం ఆరా తీశారు. గ్రామాల్లో మొత్తం 68 వేల కి.మీ ఇంటర్నల్ రోడ్లు ఉన్నాయని...వీటిలో 55 వేల కి.మీ సిసి రోడ్లు ఉన్నాయని తెలిపారు.

గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే 25 వేల కి.మీ మేర సిసి రోడ్ల నిర్మాణం జరిగిందని...వైసీపీ ప్రభుత్వంలో కేవలం 6 వేల కి.మీ మేర మాత్రమే పనులు జరిగాయన్నారు. మిగిలిన సిసి రోడ్ల పనులను కేంద్రం పంచాయతీలకు ఇచ్చే నిధులు, నరేగా పనుల్లో భాగంగా పూర్తి చెయ్యాలని సిఎం సూచించారు.

కేంద్రం తాజాగా మరో రూ.275 కోట్లు పంచాయతీలకు విడుదల చేసిందని..వాటి ద్వారా కూడా పనులు చేపట్టాలని సిఎం అన్నారు. నాబార్డు నిధుల ద్వారా పంచాయతీ రోడ్లు నిర్మించాలని సిఎం సూచించారు. గ్రామాల నుంచి స్టేట్ హైవేలకు, నేషనల్ హైవేలకు కనెక్టవిటీ పెంచే అంశంపైనా దృష్టిపెట్టాలని అధికారులను సిఎం ఆదేశించారు.

## అదానీ నీ వంద కోట్లు మాకొద్దు..

మొదటి పేజీ తరువాయి..
సిద్ధంగా లేదని లేఖ రాశాము. రూ.100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయొద్దని లేఖలో పేర్కొన్నాం. పక్క రాష్ట్రాల్లో, పక్క దేశాల్లో అదానీ విషయంలో జరుగుతున్న వివాదానికి తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదు. ఒక సదుద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీ వివాదాస్పదం కావడం మాకు ఇష్టం లేదు. అందుకే అదానీ నుంచి రూ.100 కోట్లు తీసుకోకూడదు అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూసి వివాదాస్పదం చేయ వద్దని కోరుతున్నా. నేను ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి మీడియా మంత్రివర్గ విస్తరణ అంశాన్ని తెరపైకి తెస్తోంది. ఇవాల్టి నా ఢిల్లీ పర్యటన ఓం బిర్లా కూతురు వివాహానికి హాజరు కావడానికి, ఈ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యత లేదు. రేపు తెలంగాణ లోక్ సభ సభ్యులకు, రాజ్యసభ సభ్యలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సభలో లేవనెత్తాల్సిన అంశాలపై వారితో చర్చిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులను తీసుకొచ్చేందుకు కావాల్సిన కార్యాచరణ రూపొందిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన నిధులను, అనుమతుల కోసం రేపు అందుబాటులోఉన్న కేంద్ర మంత్రులను కలుస్తాం. కొంతమంది అగ్రాస్ పాటలా నా పర్యటనకు లెక్కలేస్తున్నారు. నేనేమీ మీలా మోదీ ముందు మోకరిల్లాడానికి ఢిల్లీవెళ్లడం లేదు. ఎవరి కాళ్ళో పట్టుకోవడానికో, కేసుల నుంచి తప్పించుకోవడానికో, గవర్నర్ అనుమతి ఇవ్వొద్దని కోరేందుకో నేను ఢిల్లీ వెళ్లడం లేదు. గత పదేళ్లుగా తెలంగాణకు తీవ్ర నష్టం జరిగింది. కేంద్రం నుచి నిధులు తెచ్చుకోవడం మన హక్కు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు బీజేపీ తన ట్రెజరీ నుంచి ఏం ఇవ్వడం లేదు.

కేంద్ర ప్రభుత్వ ట్రెజరీ నుంచే ఇస్తుంది. రాజకీయ పక్షపాతం చూపకుండా వారిని వెళ్లి కలిసినపుడే నిధులు రాబట్టుకోగలం. ఇందుకోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం. మీ కడుపు మంట, దుఃఖం మాకు తెలుసు.. మీ కాకి గోలను మేం పట్టించుకోము. ఇది ఒకరిపై కోపం, పగ చూపాల్సిన సమయం కాదు. కార్యదీక్షతో తెలంగాణ అభివృద్ధి కోసం మేం ముందుకు వెళతాం. అదానీ ఫ్లైట్ లో ఆడంబరంగా తిరిగింది వాళ్లు. పెట్టుబడుల విషయంలో ఎవరికీ ఆయాచిత లబ్ది చేకూర్చము. కేసీఆర్ లా మేం అదానీ నుంచి అప్పనంగా తీసుకోలేదు. ఆదానితో ఇన్ని ఒప్పందాలు చేసుకున్నవారూ మాపై ఆరోపణలు చేస్తున్నారు. మహారాష్ట్ర నాందేడ్ లోక్ సభ ఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది. వయనాడ్ లో ప్రియాంక గాంధీకి రాహుల్ గాంధీ కంటే ఎక్కువ మెజారిటీ వచ్చింది.

రాష్ట్రానికి ఒకరకంగా, కేంద్రానికి ఒకరకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. దేశంలో ఎక్కడ చూసినా బీజేపీని తిరస్కరించారు. బీజేపీ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావడంలేదు. ఆయన ఒక సైకో రామ్.. సైకో రామ్ గురించి ఎక్కువ మాట్లాడదలచుకోలేదు.

## వీడు పచ్చి లంగా.. తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడు...


మొదటి పేజీ తరువాయి..
లేదు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం 28 పైసలు కూడా తేలేదు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతున్నారు.

మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోడీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుంది. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు.

సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే...లగచర్లలో జరిగిన సంఘటన కు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారు. కొండగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలో కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తాం.

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా. ఎవరి కోసం ఫార్మా విలేజ్. తన అల్లుడి కోసం పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేస్తలేడు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలి. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు టైమ్ వస్తుండేనా, రైతు బీమా వచ్చిందా, 24 గంటలు కరెంట్ వస్తుండేనా? రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొంట్టిండు. ఫించన్ పెంచలేదు. బోనస్ బోగస్ అయ్యింది. ఆడ బిడ్డలకు మహాలక్ష్మి స్కీం వచ్చిందా? మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారు.

నేను ఇక్కడి వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని



అంటున్నారు. నేను డీజీపీ, ఎస్పీ ని అడుగుతున్నా రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు? కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యే ల మీద కేసులు ఉండవా? కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడతామా? మేము కేసీఆర్ తయారు చేసిన దళం. భయపడే ప్రసక్తే లేదు.

మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నాం. వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారు. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మనుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోంది. తప్పు జరిగింది. పొరపాటు జరిగింది. ఏం బాధలేదు. 4 ఏళ్ల పాటు ప్రజలకు ఎక్కడ అన్యాయమైన కొట్లాడదాం.

లగచర్లలో 30 మంది రైతులను జైల్లో పెడితే మా బంజారా ఆడబిడ్డలు భయపడలేదు. జ్యోతి అనే గర్భిణీ సోదరి ఢిల్లీ కి వద్దమ్మ అంటే కూడా రేవంత్ రెడ్డి భరతం పడతా అంటూ ఢిల్లీకి వరకు వచ్చింది. అక్కడ ఎన్ హెచ్ఆర్సీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళ కమిషన్ సభ్యులకు వాళ్ల బాధలు చెబుతుంటే కమిషన్ సభ్యుల కళ్లలో నీళ్లు వచ్చాయి. కానీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలకు గిరిజన బిడ్డల కష్టాలు కనిపించటం లేదు. మాత్రం ఏమాత్రం బాధ అనిపించటం లేదు. లగచర్లలో జరిగినట్లే రేపు మన అందరికీ రాష్ట్రంలో ఎక్కడైనా జరగవచ్చు. ఒక దగ్గర అన్యాయం జరిగితే రాష్ట్రమంతా కదం తొక్కాలి. తెలంగాణలో ఏ గిరిజన బిడ్డ కు అన్యాయైన రాష్ట్రమంతా గిరిజన బిడ్డలు కదం తొక్కాలని కోరుతున్నా. గతంలో మీరే కదా కేసీఆర్ ను డిమాండ్ చేస్తే ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను పది శాతం చేశారు. తండాలను గ్రామపంచాయితీలు చేశారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. ఐతే కొన్ని మాయ మాటల కారణంగా మోసపోయాం. కానీ రేవంత్‌రెడ్డి మాత్రం గిరిజన భూములు గుంజుకుంటున్నాడు. అలాంటి వ్యక్తిని ఒక్క మనుకోటలోనే కాదు ఊరురా ఉరికిచ్చి కొట్టే బాధ్యత మీదే. మానుకోట మహాధర్నా మొదటి అడుగు మాత్రమే. మన లగచర్ల గిరిజన మహిళలకు న్యాయం జరిగేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మద్దతు కూడా గడుతాం. మానుకోటలో మీరు కదం తొక్కి మాకు ఇచ్చిన శక్తిని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాం. బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు...బంజారా రాష్ట్ర సమితి కూడా. మీకు ఎప్పుడు కష్టమొచ్చినా మేము అండగా ఉంటాం.

## ప్రతి ఇళ్లూ, కార్యాలయం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి

మొదటి పేజీ తరువాయి..
కావాలని, సౌర విద్యుత్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అవసరమైన ప్రణాళికలు సత్వరం అమల్లోకి తేవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక వాతావరణ పరిస్థితుల కారణంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తితో తిరుగులేని ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. సోలార్ విద్యుత్‌తో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి. సోలరైజేషన్ కార్యక్రమంలో నిర్ధేసించుకున్న లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారు. తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారుడు తమకు అవసరమైన విద్యుత్ ను ఉచితంగా పొందడమే కాకుండా....తాను వినియోగించుకోగా మిగలిన విద్యుత్ తో అదనంగా ఆదాయం పొందే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి అన్నారు. దీని కోసం ప్రజలను చైతన్య పరిచి...కేంద్ర కార్యక్రమాలైన పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాలను వారికి చేరువ చేయాలన్నారు. రాష్ట్రంలో సౌరవిద్యుత్ కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి సచివాలయంలో చంద్రబాబు సమీక్ష చేశారు. ప్రజల ఇళ్లపై సౌరవిద్యుత్ ఉత్పత్తి, 100 శాతం సౌర విద్యుత్ గ్రామాలు ఏర్పాటు, ఎస్ సి, ఎస్ టి ఇళ్లపై 100 శాతం సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటు, పూర్తిస్థాయి సోలరైజేషన్ లో భాగంగాకుప్పాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని చేపట్టే పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు పూర్తి స్థాయిలో సౌరవిద్యుత్ వినియోగంలోకి తెచ్చే అంశంపైనా అధికారులు సాధ్యాసాధ్యాలను వివరించారు. కేంద్ర పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

### భారీ ఎత్తున కేంద్ర సబ్సిడీ:

పీఎం సూర్య ఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఏడాదిలో కోటి గృహాలు ఈ పథకం పరిధిలోకి తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా, 30 లక్షల ఇళ్లలో ఈ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునే గృహ విద్యుత్ వినియోగదారులకు కేంద్రం భారీగా సబ్సిడీ ఇస్తోంది. 1 కిలో వాట్‌కి ఎస్ఆర్టీ (సోలార్ రూఫ్ టాప్)కి రూ. 50 వేలు ఖర్చు అవుతుండగా, రూ. 30 వేలు సబ్సిడీ రానుంది. అలాగే 2 కిలో వాట్లకు వ్యయం రూ. 1 లక్ష కాగా సబ్సిడీ రూ. 60 వేలు, 3 కిలో వాట్లకు పెట్టుబడి రూ. 1 లక్షా 45వేలు కాగా రూ. 78 వేలు సబ్సిడీ రూపంలో కేంద్రం ఇస్తుంది.

### రాష్ట్రంలో 6 లక్షల మంది రిజిస్ట్రేషన్ :

రాష్ట్రంలో ఈ పథకానికి తమ సమ్మతి తెలుపుతూ ఇప్పటివరకు 6,33,045 మంది గృహ విద్యుత్ వినియోగదారులు రిజిష్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. వీరిలో పిఎం సూర్య ఘర్ పథకానికి 70,110 ధరఖాస్తు చేయగా, 4,961 గృహాలపై ఇప్పటికే సోలార్ ప్యానల్స్ అమర్చడం పూర్తయ్యింది.

### కుప్పం నియోజకవర్గంలో 100% సౌర విద్యుత్ లక్ష్యం :

కుప్పం నియోజకవర్గంలో 50,314 ఇళ్లు సౌరవిద్యుత్ అమర్చేందుకు అనుకూలంగా ఉండగా, 50,312 ఇళ్ల యజమానులు తమ అంగీకారం తెలిపారు. దీంతో కుప్పం నియోజవర్గంలో 2 కోట్ల 66 లక్షల 15 వేల 521 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం లభిస్తుంది. పీఎంఎస్జీఎంబీవై కింద చేపట్టిన కుప్పం రెస్కో ప్రాజెక్టుకు మొత్తం రూ. 286 కోట్లు వ్యయం అవుతుంది. ఇందులో రూ. 172 కోట్లు కేంద్రం నుంచి సబ్సిడీ రూపంలోనే వస్తుంది. మిగిలిన రూ. 114 కోట్లను లబ్ది దారులు రుణంగా పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు.

### ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైనా సౌర పలకలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వానికి 100 మెగావాట్లకు సుమారు రూ.349 కోట్ల నుంచి రూ. 379 కోట్ల వరకు విద్యుత్ బిల్లుల రూపంలో ఆదా కానుంది. లక్ష యూనిట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో 2,186 ప్రభుత్వ కార్యాలయాలను సోలార్ రూఫ్ టాప్స్ కోసం గుర్తించడం జరిగింది. 19,53,369 చదరపు మీటర్ల పరిధిలో సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేస్తే ఏడాదికి 2,62,252 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అయితే ఇందుకు రూ. 262.25 కోట్లు వ్యయం కానుంది. ఎన్టిపిసి విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున జీఏడీ లేదా ఆర్ధిక శాఖ గ్యారెంటీ ఇవ్వాలని నిర్ణయించారు.

### పేద ఎస్సీ, ఎస్టీ గృహాలకు ప్రాధాన్యత :

పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గృహానికి నెలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం కింద 20.38 లక్షల గృహ వినియోగదారులు లబ్దిపొందుతున్నారు. ఇప్పుడు ఈ గృహాలకు పీఎంఎస్జీఎంబీవై కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ అమర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. అయితే 81% గృహాలకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు వెసులుబాటు లేదు. మిగిలిన 19% గృహాలకు ఫస్ట్ ఫేజ్ కింద పీఎంఎస్జీఎంబీవై పథకాన్ని అమలు చేసే అవకాశం ఉంది ఉందని అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

### పిఎం కుసుమ్ స్కీం పథకం :

పిఎం కుసుమ్ స్కీం పథకం కింద రాష్ట్రంలో 14, 94, 453 వ్యవసాయ విద్యుత్ పంపు సెట్లకు సోలార్ ప్యానల్స్ అమర్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కుసుమ్ పథకం ద్వారా ఫేజ్ 1 కింద 3572 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

### మోడల్ సోలార్ విలేజ్ :

రాష్ట్రంలో మొత్తం 132 గ్రామాలను సోలార్ విలేజస్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ గ్రామాల్లో 100 శాతం ఇళ్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తాయి. సోలార్ గ్రామాలకు కేంద్రం రూ. 1 కోటి సాయం కింద ఇవ్వనుంది.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పథకం అమలుపై వేగంగా ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ బిల్లల భారం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయం ఆర్జించే అవకాశాన్ని ప్రజలకు కల్పించవచ్చని సిఎం అన్నారు. కేంద్ర పథకాలను వేగంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 55 వేల ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయని అధికారులు తెలపగా....వీటిలో ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు, వ్యక్తిగత వాహనాలకు విరివిగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వాహనాలకు తీసుకునే విద్యుత్ టారిఫ్ లను కూడా నిర్ణయించాలని అధికారులకు సూచించారు.

## సత్తిసారును సాగనంపారోచ్!

మొదటి పేజీ తరువాయి..
పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం, పార్టీ కార్యకర్తలను ఆగ్రహానికి గురిచేసింది. సత్తెన్నతో అట్లుంటది మరి!

సత్యనారాయణ రైల్వే నుంచి డెప్యుటేషన్ వచ్చి ఏడేళ్లు ముగిసింది. అయితే ఆయనపై అంతకుముందు విజిలెన్స్ విచారణ పెండింగ్‌లో ఉంది. తాజాగా బిల్లుల చెల్లింపులో సత్యనారాయణ అడ్డగోలుగా నిబంధనలు అతిక్రమించారంటూ, బీజేపీ ఎంపి సీఎం రమేష్ డీఓపీటీకి ఫిర్యాదు చేశారు. సత్యనారాయణ అక్రమాలకు సంబంధించిన ఆధారాలు కూడా అందచేశారు. కాగా కొద్దిరోజుల క్రితం డీఓపీటీ నుంచి కూడా, సత్యనారాయణపై విచారణ ప్రారంభమయిందని సమాచారం.

ఈ నేపథ్యంలో సత్యనారాయణ, చడీచప్పుడు లేకుండా.. 'నా డెప్యుటేషన్ ముగిసినందున, తన మాతృశాఖకు వెళ్లిపోతున్నానోచ్' అంటూ, ఒక లేఖ రాసి రైల్వేస్‌కు చెక్కేశారు. ఇది తెలిసిన సీఎస్ అగ్గిరాముడయ్యారట. నిజానికి సత్తిసారుపై సీఎస్ సీరియస్‌గా ఉన్నప్పటికీ.. సీఎంఓలోని ఒక కీలక అధికారి, ఆర్థిక శాఖలోని మరో పెద్దసారు ఇద్దరూ సత్తిసారుకు అభయహస్తం ఇచ్చి, సాగనంపారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

జగన్ సర్కారులో బాధితులు కాని వారికి, కీలక పదవులు అనుభవించిన వారికి సీఎంఓలో స్థానం ఇచ్చారన్న టీడీపీ వర్గాల అసంతృప్తి నేపథ్యంలో.. సత్యనారాయణ జంపయిపోయారన్న వార్త, కూటమి వర్గాల అసంతృప్తికి కారణమయింది. జగన్ బాధిత అధికారులు సీఎంఓలో ఉంటే పరిస్థితి ఈ విధంగా ఉండేది కాదన్న వ్యాఖ్యలు కూటమి వర్గాల్లో వినిపిస్తోంది.

నిజానికి సీఎంఓలో ఇప్పుడు పనిచేస్తున్న అధికారుల్లో.. ఒక్కరు కూడా జగన్ బాధితులు కారన్న ప్రచారం, తొలిరోజు నుంచీ జరుగుతున్నదే. జగన్ బాధిత అధికారులకే ఆ కసి-పట్టుదల ఉంటుంది తప్ప.. జగన్ జమానాలో అన్ని అధికారులు అనుభవించిన వారికి , సీరియస్‌నెస్ ఎందుకు ఉంటుందన్న చర్చ, చాలాకాలం నుంచి జరుగుతోంది.

అయితే కొందరు తెలివైన అధికారులు.. తమను జగన్ బెదిరించడంతో, తప్పనిసరి పరిస్థితిలో ఆ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేయాల్సి వచ్చిందని, నెపం జగన్‌పై నెట్టేసి సీఎంఓ పీఠం వేసినట్లు అధికార-కూటమి వర్గాల్లో ప్రచారం లేకపోలేదు. జగన్ బాధిత అధికారులు సీఎంఓలో ఉంటే, కూటమి శ్రేణులకు సమస్యలు ఉండేవికావ న్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఇప్పుడు విచారణ ఎదుర్కొని.. వణికిపోవలసిన సత్యనారాయణ, బేఫికర్‌గా కేంద్ర సర్వీసుకు తిరిగి వెళ్లిపోయారంటే.. అవినీతి అధికారులకు ఏం సంకేతాలిస్తున్నాం? ఇక అవినీతి అధికారులు- గీత దాటే అధికారులకు ఏం భయం ఉంటుందన్న చర్చకు తెరలేచింది.

గతంలో సమాచార శాఖ కమిషనర్‌గా పనిచేసిన విజయకుమార్‌రెడ్డి, బ్రేవరెజ్‌స్‌ను వెలిగించిన వాసుదేవరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో చక్రం తిప్పిన ఐజి రామకృష్ణ వంటి అధికారులు నిక్షేపంగా వెళ్లిపోవడం కూటమి ప్రభుత్వానికి అప్రతిష్ఠగా మారిందన్న ఆవేదన అధికారపార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

వాసుదేవరెడ్డి సీఐడీ అదుపులోనే ఉన్నారని, ఆయనతో కొందరు 'మాటా–ముచ్చట' కొనసాగిస్తున్నారన్న ప్రచారం, సోషల్‌మీడియాలో జోరుగా సాగింది. మళ్లీ ఆ తర్వాత వాసుదేవరెడ్డి ముచ్చట అంతా మర్చిపోవడం విశేషం.

టీటీడీలో అంతా తానై.. అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్న మాజీ జేఈఓ ధర్మారెడ్డిపై, ఇప్పటికీ ఈగ వాలకపోవడం విశేషం. ఆయనను ఎవరు రక్షిస్తున్నారన్నదే ప్రశ్న.

మద్యం వ్యవహారంలో చక్రం తిప్పిన వాసుదేవరెడ్డిని, జీఏడీకి రిపోర్టు చేయమన్న ప్రభుత్వం.. ఆయనపై వెంటనే సస్పెండ్ వేటు వేయకపోవడంతో..దర్జాగా తప్పించుకుపోయి, కోర్టులో క్వాష్ పిటిషన్ వేసిన వైనం అప్రతిష్ఠ తెచ్చింది. ఆయన పరారైన నెలరోజుల తర్వాత కూడా సస్పెండ్ చేయని, 'మంచి ప్రభుత్వం'పై టీడీపీ సోషల్‌మీడియా సైన్యం నిప్పులు కురిపించింది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
03
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 26, ఆగస్టు 2023



# జైలుకెళ్లినా కేటీఆర్ సీఎం కాలేడు

- ఆ చాన్స్ చెల్లి కవిత కొట్టేసింది
- అదానీ సంకనెక్కింది కేసీఆరే
- మీడియాతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

ఢిల్లీ, మహానాడు:

జైలుకెళ్తే ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ భావిస్తున్నట్లుగా ఉంది. కానీ కేసీఆర్ కుటుంబంలో ఆ ఛాన్స్ ఆయన చెల్లి కవిత కొట్టేసింది. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబం అదానీ సంకలో దూరింది. కానీ ఇప్పుడు మా పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. బీఆర్ఎస్ హయాంలో అదానీకి పలు ప్రాజెక్టులు కట్టబెట్టారు. వాటిపై విచారణకు సిద్ధమా '? అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ... 'కేటీఆర్ జైలుకెళ్లాలని తహతహలాడుతున్నారు. నేను మొన్న చూశాను... జైలుకు వెళ్లి వారంతా సీఎం అయ్యారని భావిస్తున్నాడు. ఆ లెక్కన మొదట కేటీఆర్ చెల్లెలు జైలుకు వెళ్లారు. అలా కూడా కేటీఆర్‌కు అవకాశం రాదు. అలాంటి అవకాశం ఏదైనా ఉంటే ఇప్పటికే ఆ ఛాన్స్ ఆయన చెల్లెలు కొట్టేసింది. కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉంది. ఆ ఫ్యామిలీలో పోటీని తట్టుకోలేక మాపై ఏడుపు. కేటీఆర్ అమెరికాలో చదువుకున్నాడు. పదేళ్లు మంత్రిగా పని చేశాడు. కాస్త ఆలోచించి మాట్లాడాల'ని రేవంత్ రెడ్డి సూచించారు.

'మహారాష్ట్రలో గొప్ప విజయం సాధించామని బీజేపీ చెబుతోంది.



కానీ రెండు లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. కర్ణాటకలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు, బెంగాల్‌లో ఆరు నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఎక్కడా గెలవలేదు. మహారాష్ట్రలో మీ ప్రభుత్వం మరోసారి నెగ్గింది. ఝూర?ండ్‌లో మా ప్రభుత్వం మరోసారి నెగ్గింది. ఇందులో బీజేపీ సంబరాలు చేసుకోవడానికి ఏముంది'? అన్నారు.

# సీఎం సారీ చెబితేనే సర్వే వివరాలు చెబుతా!

- ఎన్యూమరేటర్‌కు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి షరతు
- గతంలో సర్వేని తిట్టిన రేవంత్ వీడియో ప్రదర్శన
- బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసానికి(స్వంత గ్రామం వేల్పూర్ నందు) కులగణన సర్వే చేయటానికి వచ్చిన అధికారులు
- నాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ మాట్లాడిన వీడియోను అధికారులకు చూపించి ఇప్పుడు ఎలా రేవంత్ రెడ్డి సర్వే చేపడుతున్నారని ప్రశ్నించిన ఎమ్మెల్యే

బాల్కొండ,మహానాడు:

ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి కులగణన సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్‌పై ప్రశ్నల వర్షం కురిపించి ఉక్కిరిబిక్కిరి చేశారు. గత తమ ప్రభుత్వం నిర్వహించిన సర్వేను విమర్శించిన, ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డి అందుకు క్ష మాపణ చెబితేనే సర్వే వివరాలు చెబుతానని, మెలికి పెట్టిన మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి.. అప్పటి రేవంత్ వీడియో సర్వేకు వచ్చిన ఆ ఎన్యూమరేటర్‌కు చూపించి హడలకొట్టారు.

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన గోప్యత హక్కులను విరుద్ధంగా ఆస్తులు అంతస్తులు వాహనాలు తదితర స్థిర చర ఆస్తుల ల వివరాలు ఎలా సేకరిస్తారని అధికారులను ప్రశ్నించారు. నాకు వివరాలు



ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.. కానీ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే ను తప్పు అంటూ వివరాలు సేకరించడానికి అడ్డమైన వాళ్ళను ఇంటికి పంపిస్తారా అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పిన తర్వాత వ్యక్తిగత వివరాలు సేకరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

గడువులోపు సర్వే పూర్తి చేయాలనే ఆతృతలో తప్పులు దొర్లే ప్రమాదం ఉందని పేద బడుగు బలహీనర్గాలతో పాటు మైనారిటీలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సర్వే ద్వారా ప్రజలకు సరైన న్యాయం దక్కేలా వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే పేరిట,టివి ఫ్రిడ్జ్,స్కూటర్ లాంటి సాధారణ అంశాలను పరిగణలోకి తీసుకుని.. సంక్షేమ పథకాలు ప్రజలకు ఎగ్గొట్టే ప్రయత్నం జరిగితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని ఎమ్మెల్యే అన్నారు.

# అదానితో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటి రేవంత్ రెడ్డి?

- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్న
- అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్

హైదరాబాద్,మహానాడు:

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ఆదాని ఇచ్చిన 100 కోట్ల నిధులను వెనక్కి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డి గారూ... మరి, రాహుల్ గాంధీ గారు అదాని అవినీతి మీద జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో, దావోస్ లో మీరు ఆదానితో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేమిటి?



అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరిం చేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి? 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశాం.

కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించింది. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచింది. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానితో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడు. ఇప్పుడు ఆదాని అవినీతి బయటికిరాగానే మాట మార్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.



శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు.. కార్తీకమాస చివరి సోమవారం కావడంతో ఆలయానికి భక్తుల తాకిడి.. పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు.. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం




ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు CMRF ద్వారా ఒంగోలు నియోజకవర్గంలోని 18 మంది లబ్ధిదారులుకు 13,06,034 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు



వివిధ అనారోగ్య కారణాలతో పలు హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన వారు CMRFకు దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే Dr.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



ఈనాడు అధినేత కిరణ్, ఆయన సతీమణి శైలజ కిరణ్‌లను సోమవారం మర్యాదపూర్వంగా కలిసిన టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు.

# ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ హయాంలోనే బీసీలకు న్యాయం

- కాంగ్రెస్ దేశంలో కులగణన ఎందుకు చేపట్టలేదు?
- బీజేపీ డీఎన్ఏలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక భావం ఉంది
- డెడికేటెడ్ కమిషన్‌ను స్వతంత్రంగా పనిచేయనివ్వాలి
- బీసీ గణనపై అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలి
- కమిషన్‌కు కూర్చుందామంటే కుర్చీ లేదు... రాసుకొందామంటే పెన్ను లేదు
- బీసీ కులగణనను ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్
- డెడెకేటెడ్ కమిషన్ కు సమగ్ర నివేదిక సమర్పించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మహానాడు:

బీసీ కులగణన విషయంలో ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ను స్వతంత్రంగా పనిచేయనివ్వాలని, దానికి అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ కులగణనపై బీసీ వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయని, వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాలని అన్నారు.

55 ఏళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో కులగణనను ఎందుకు చేపట్టలేదో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో చేపట్టిన కులగణ వివరాలను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ఆ వివరాలను బయటపెట్టించాలని రాహుల్ గాంధీకి సూచించారు.తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం నాడు డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బీ.వెంకటేశ్వర రావును కలిసి ఎమ్మెల్సీ కవిత అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ...



సమాజంలో అన్ని కులాలు అభివృద్ధి చెందాలని ఆయా ప్రభుత్వాలు అనేక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ జరగాల్సిన న్యాయం జరగలేదన్న ఆవేదన బీసీ వర్గాల్లో ఉందని తెలిపారు. రాజ్యాంగపరమైన హక్కులు కల్పించలేదన్న భావన బీసీల్లో తీవ్రంగా ఉందని తెలియజేశారు.

"ప్రాంతీయ పార్టీల హయాంలోనే బీసీలకు న్యాయం చేసే చర్యలు జరిగాయి. తమిళనాడులో జయలలిత అధికారంలో ఉన్నప్పుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు సమయంలో, తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో బీసీలకు న్యాయం జరిగిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. బీసీలకు రాజకీయ, ఆర్థిక సాధికారతను ప్రాంతీయ పార్టీలే కల్పించడానికి చర్యలు చేపట్టాయి. " అని వ్యాఖ్యానించారు.

తాము కులగణన చేపట్టబోమని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో 2021లో అఫిడవిట్ దాఖలు చేసిందని గుర్తు చేశారు. బీజేపీ డీఎన్ఏలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక భావాలు ఉన్నాయని ధ్వజమెత్తారు. అటువంటి పార్టీలను నిలదీసి హక్కులు సాధించుకునే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడమే కాకుండా బీసీల అభివృద్ధికి ఏటా రూ 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ లక్ష కోట్లు ఖర్చు చేస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పిందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

డెడికేటెడ్ కమిషన్ ను నియమించడానికి 11 నెలల పాటు ప్రభుత్వం తాత్సారం చేసిందని విమర్శించారు. డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేస్తేనే కుల గణన సాధ్యమువుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు సుప్రీం కోర్టు రెండు తీర్పులు ఇచ్చిందని, అయినా కూడా బీఆర్ఎస్ పార్టీతో పాటు అనేక బీసీ సంఘాలు ఉద్యమించే వరకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయలేదని తప్పుబట్టారు.

కమిషన్‌ను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటికీ కమిషన్‌కు కూర్చుందామంటే కుర్చీ లేదని, రాసుకొందామంటే పెన్ను లేదని, ఎటువంటి సౌకర్యాలు లేవని, ఇలాంటి పరిస్థితుల్లో కేవలం నెల రోజుల్లోనే ఇంత పెద్ద అంశంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. డెడికేటెడ్ కమిషన్ ను స్వతంత్రంగా పనిచేయనివ్వాలని విజ్ఞప్తి చేశారు. కేవలం రాజకీయ రిజర్వేషన్లకే పరిమితం కాకుండా బీసీలకు సంబంధించిన అన్ని అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ప్రణాళిక శాఖ ద్వారా ఇంటింటి సర్వే చేయిస్తున్నారని, బీసీ శాఖ బీసీల వివరాలు సేకరిస్తున్నదని, ఆ సమాచారాన్ని డెడికేటెడ్ కమిషన్ వాడుకోవాలని ప్రభుత్వం చెబుతోందని, ఇది కోర్టుల్లో నిలబడుతుందా అని అన్నది ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. బీసీలకు రిజర్వేషన్లను వ్యతిరేకించే వారు కోర్టులో కేసులు వేస్తే ఈ అంశం నిలబడుతుందా అన్న దానిపై బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బీసీ కులగణనకు సంబంధించి ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికి కూడా స్టిక్కర్లు వేయనటువంటి ఇళ్లు 70 శాతం ఉన్నాయని,అత్యధిక జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాల్లో ఇప్పటికీ సర్వే పూర్తి కాకుండానే రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం సర్వే పూర్తయిందని ప్రభుత్వం ఎలా చుబుతుందని ప్రశ్నించారు. అంతేకాకుండా, సర్వే వివరాల కంప్యుటరైజేషన్ 7 శాతం కూడా పూర్తి కాలేదని అన్నారు. బీసీ వర్గాలకు సంపూర్ణ న్యాయం జరగాలన్న ఉద్యమాన్ని తనను జైలులు వేయకముందే వెళ్లకముందే ప్రారంభించానని, భవిష్యత్తులోనూ ఉద్యమిస్తూనే ఉంటానని తేల్చిచెప్పారు.

# దేవాలయాలు పిక్నిక్ స్పాట్స్‌లా మారాయి

అమరావతి,మహానాడు:

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ, ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని, రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.

ఆలయాలు, పర్యావరణం, సాహస క్రీడలు తదితర అంశాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఏటా పది శాతం అభివృద్ధికి అవకాశం ఉన్న పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి , పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఆర్. అండ్ బి., ఐ. అండ్ ఐ. శాఖల మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి , సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గతంలో పాలకులు రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ముందుకు తీసుకువెళ్లేవారు. శ్రీ పి.వి. నరసింహారావు గారు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో యాత్ర బస్సుల



పేరిట దివ్య క్షేత్ర దర్శనం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం టూరిజం అంటే విదేశాలకు వెళ్లడం అనే పరిస్థితి ఉత్పన్నమయ్యింది. గతంలో ఎకో టూరిజం గురించి మాట్లాడాము. దానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు కూడా ప్రారంభించాము.

## ఎక్కడ... ఏమున్నాయో ప్రజలకు తెలియాలి

పర్యాటక అభివృద్ధికి మనకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్‌ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మన రాష్ట్ర విద్యార్థులను విహార యాత్రకు తీసుకెళ్లాలంటే పాఠశాల యాజమాన్యాలు పక్క రాష్ట్రాలైనా కర్ణాటక, కేరళ ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. అక్కడ విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్ లు ఏర్పాటు చేశారు. అలాంటి థీమ్ పార్క్ లు మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి.

వాటిపై దృష్టి పెట్టడం వల్ల చాలా మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు విద్యార్థులకు వినోదం, ఉత్సాహంతో పాటు గొప్ప అనుభూతిని అందించవచ్చు. నంద్యాలలో ఏనుగుల క్యాంపులు ఉన్నాయి. గండికోట, హార్స్‌లీ హిల్స్‌ల్లో అద్భుతమైన కొండలు ఉన్నాయి. మన వారసత్వ సంపదకు తగిన ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. తిరుపతి దగ్గర గుడిమల్లం ఆలయం, కాకినాడ సమీపంలో ఉన్న కోరింగ మడ అడవులు, వన్యప్రాణి అభయారణ్యాలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయి. అయితే ఎక్కడ ఏమున్నాయి అన్న సమాచారం ప్రజలకు అందుబాటులో లేదు.

రాష్ట్రంలో పర్యటక రంగం అభివృద్ధి చెందాలి అంటే అసలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో టూరిజం స్పాట్స్ ఎక్కడ ఏమున్నాయి అనే విషయం ప్రజలకు తెలియాలి. అలా తెలియాలి అంటే ప్రణాళికాబద్ధంగా ప్రచారం కల్పించాలి. న్యూజిలాండ్, ఉక్రెయిన్ లాంటి దేశాలు చలనచిత్ర మాధ్యమాన్ని అందుకు ఎంచుకుంటున్నాయి. సినిమాల ద్వారా పర్యటక ప్రాంతాలకు తేలికగా ప్రచారం కల్పించవచ్చు. ఒక సినిమాలో ఒక స్పాట్ ను ప్రమోట్ చేస్తే అదే కరపత్రంగా మారుతుంది. స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించడం ద్వారా అది సాధ్యపడుతుంది.

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా లాతూర్ ప్రాంతం నుంచి తిరుపతి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక రైలు కావాలి అని అడిగారు. ఆ ప్రాంతం నుంచి నిత్యం 1000 మంది వరకు శ్రీవారి దర్శనానికి వస్తారు. వారి కోసం రైల్వే శాఖ సమన్వయంతో యాత్ర బస్సుల మాదిరి సీజన్లవారీగా ప్రత్యేక రైళ్లు వేయించాలి. తద్వారా విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించవచ్చు. కుంకీ ఏనుగుల కోసం కర్ణాటక వెళ్ళిన సందర్భంగా ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీశైలంకు కాలినడకన వచ్చే భక్తుల ప్రస్తావన తెచ్చారు. వారికి గతంలో సౌకర్యాలు ఉండేవి. ప్రస్తుతం వాటిని తీసేశారు. ముఖ్యమంత్రి గారితో సమావేశం సందర్భంగా అటవీశాఖ అధికారులు మా దృష్టికి తీసుకువచ్చిన టూరిజం పోలీసింగ్ అంశం కూడా చర్చకు వచ్చింది.

## దేవాలయాల పవిత్రత కాపాడటం మన బాధ్యత

మహారాష్ట్రలో పాండురంగ యాత్రను అక్కడ ప్రజలు చాలా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. క్రీస్తు పుట్టిన జెరూసలేం వెళ్లినా... వాటికన్ సిటీని సందర్శించినా చాలా క్రమశిక్షణతో ... ఎక్కడా అరుపులు, కేకలు లేకుండా భక్తిభావంతో ప్రజలు మెలుగుతారు. మన దగ్గర దేవాలయాలు అంటే పిక్నిక్ స్పాట్స్‌లా మారిపోయాయి. ఆలయాల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకోవాలి. అందులో భాగంగా మన సంస్కృతి విశిష్టతను అందరికీ తెలియచేయాలి. పల్లెల అభివృద్ధికి గ్రామ సభలు నిర్వహించినట్లు... ఆలయాల పవిత్రతను కాపాడటానికి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం వంటివి చేయాలి. ఆలయ ప్రాంగణాల్లో తిరిగేటప్పుడు ఎలా క్రమశిక్షణతో మెలగాలి, డ్రెస్స్ కోడ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలి.

వీటితోపాటు దేశం గర్వించదగ్గ నాయకుల ఇళ్లు, వారు నడయాడిన ప్రాంతాలు, ఫ్రీడమ్, సోషల్ మూమెంట్స్ కు సంబంధించిన ప్రాంతాలను గుర్తించి వాటిని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి హెరిటేజ్ ప్రాంతాలను గత పాలకులు తమ స్వార్థానికి తవ్వుకుంటూ వెళ్లిపోయారు. అటువంటి వాటిని గుర్తించి, కాపాడుకోవడం చాలా అవసరం. అన్నింటికంటే ముఖ్యంగా పర్యాటకుల భద్రత చాలా అవసరమ"ని అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 26, ఆగస్టు 2023 ||

## మంత్రి లోకేష్‌ను కలిసిన విభిన్న ప్రతిభావంతుడి కుటుంబం

◆ కామిశెట్టి ప్రతిభను మెచ్చుకున్న మంత్రి

**ఉండవల్లి, మహానాడు:** మానసిక వైకల్యాన్ని జయించి విశేష ప్రతిభా పాటవాలు కనబరుస్తున్న కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కామిశెట్టి వెంకట్ కుటుంబం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. వెంకట్‌కు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అందించాలని తల్లిదండ్రులు కోరారు. వెంకట్ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా మంత్రి మెచ్చుకున్నారు. తగిన విధంగా ప్రోత్సహిస్తామని తెలిపారు.





## ముగ్గురి ప్రాణాలు తీసిన గూగుల్ మ్యాప్!

**బరేలీ:** గూగుల్ మ్యాప్స్‌ను నమ్మి నదిలో పడి ముగ్గురు దుర్మరణం పాలైన ఘటన ఉత్తరప్రదేశ్ లో చోటు చేసుకుంది. గూగుల్ మ్యాప్స్ ను గుడ్డిగా నమ్మడం ప్రాణాలకు ముప్పు అని మరోసారి నిరూపణ అయ్యింది. యూపీలోని బరేలీ లో ఓ ఫ్యామిలీ గూగుల్ మ్యాప్స్ ఆధారంగా కారులో ప్రయాణిస్తున్నారు. తీవ్ర పొగమంచు కారణంగా జీపీఎస్ నే ప్రామాణికంగా తీసుకుని ప్రయాణాన్ని కొనసాగించారు.

జీపీఎస్ నిర్మాణంలో ఉన్న వంతెన చూపించడంతో దానినే అనుసరిస్తూ వెళుతుండగా కారు నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం కాగా.. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదుకు చేసుకొని విచారించారు. గూగుల్ మ్యాప్ కారణంగానే ప్రాణాలు కోల్పోయినట్టు ఓ పోలీస్ అధికారి తెలిపారు.

## ఎవరెస్ట్ శిఖరంపై తిరుపతి చిత్రపటం ఆవిష్కరణ

**తిరుపతి, మహానాడు:** అత్యున్నత శిఖరమైన ఎవరెస్ట్‌పై ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి చిత్రపటాన్ని వైఎస్సార్‌సీపీ తిరుపతి ఇన్‌చార్జ్ భూమన




అభినయ్ ఆవిష్కరించారు. ట్రెక్కింగ్ అంటే ఆయనకు ఇష్టం. ఈ నేపథ్యంలో ఎవరెస్ట్ బెస్‌క్యాంప్‌లో 5,364 మీటర్ల ఎత్తును ఆయన అధిరోహించారు. ఈ సందర్భంగా తనకెంతో ఇష్టమైన తిరుపతి చిత్రపటాన్ని ఆవిష్కరించినట్టు ఆయన తెలిపారు. తిరుపతి నగరం దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఎవరెస్ట్ శిఖరం అంత ఎత్తుకు తిరుపతి అభివృద్ధిలో ఎదగాలని ఆయన అన్నారు.

## సుప్రీంకోర్టులో విజయ్‌పాల్‌కు ఎదురు దెబ్బ!

◆ రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసు

**న్యూఢిల్లీ, మహానాడు:** నరసాపురం మాజీ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలన్న ఆయన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ



జరిగింది. సుదీర్ఘ వాదనల అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేతో కూడిన ధర్మాసనం విజయ్‌పాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సీబీఐ కస్టడీలో తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన అధికారులపై కేసు నమోదు చేయాలంటూ రఘురామరాజు ఇటీవల గుంటూరులో ఫిర్యాదు చేశారు.

ఈ కేసులో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, సీఐడీ డీజీ సునీల్, ప్రభుత్వాసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ ప్రభావతిని నగరపాలెం పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం గత నెలలో హైకోర్టును ఆశ్రయించగా విజయ్‌పాల్‌కు అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. బెయిలు ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. తాజాగా, తనపై నమోదైన కేసును సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా నిరాశే ఎదురైంది.



**విద్యార్థుల నైతిక విలువల సలహాదారుగా నియమితులైన ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు సోమవారం ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. విద్యార్థుల్లో మహిళలు, పెద్దలు, గురువులపై గౌరవం పెంపొందించేలా ప్రత్యేకంగా పాఠ్యాంశాలు రూపొందించాలని నిర్ణయించినట్టు మంత్రి లోకేష్ తెలిపారు. ఇందుకు మీ వంటి పెద్దల అమూల్యమైన సలహాలు అవసరమని అన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, సత్ప్రవర్తన పెంపొందించేందుకు తమ వంతు సలహాలు, సహకారం అందిస్తానని ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు చెప్పారు.**

# భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటి తరం తెలుసుకోవాలి

◆ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు కృషి చేయండి

◆ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుకు సీఎం చంద్రబాబు సూచన

◆ తన బాధ్యతను నెరవేర్చేందుకు శక్తి మేరకు కృషి చేస్తానన్న చాగంటి

◆ సచివాలయంలో చాగంటిని సన్మానించిన ముఖ్యమంత్రి

**అమరావతి, మహానాడు:** భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంచి చదువు, ఉద్యోగం, భవిష్యత్ తో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, అప్పుడే మంచి సమాజం ఆవిష్కృతం అవుతుందని... ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. తనను సచివాలయంలో సోమవారం కలిసిన ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావును విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు ప్రయత్నించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. నైతిక విలువలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని చాగంటిని కోరారు. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రవచనాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మంచిని పెంచే ప్రయత్నం చేయొచ్చని అన్నారు.





ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సంప్రదాయాలు మన సొంతం అని... వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. మహిళలను గౌరవించడం, పెద్దలు, తల్లితండ్రుల మాటలకు విలువ ఇవ్వడం వంటివి యువతకు నేర్పించాలన్నారు. మారుతున్న కాలంలో అనేక అంశాలు విద్యార్థులు, యువతపై దుష్ప్రభావం చూపుతున్నాయని నైతిక విలువల పతనానికి ఇవి కారణం అవుతున్నాయని అన్నారు.

సుమతీ-వేమన శతకాలు, నీతి కథలు, మంచి మాటలు, ప్రత్యేక క్లాసుల ద్వారా విద్యార్థులు, యువతలో విలువలు పెంచేందుకు ప్రయత్నం చేస్తామని, విద్యాశాఖలో చేపట్టే కార్యక్రమాలపై ఇప్పటికే మంత్రి లోకేష్‌తో చర్చించానని చాగంటి కోటేశ్వరావు తెలిపారు. ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన తరువాత తొలి సారి తన వద్దకు వచ్చిన చాగంటి కోటేశ్వరరావు యోగక్షేమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కోటేశ్వరావును సీఎం శాలువాతో సత్కరించి, వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

◆ ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

**విజయవాడ, మహానాడు:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఇటీవల చికిత్స చేయించుకొని, సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గంలోని ఇద్దరికి సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. 29వ డివిజన్ మధురానగర్ ముక్కుల రాధాకృష్ణకి రూ.1,59679, 24వ డివిజన్ గిరిపురం రూ.48,727 చెక్కులను ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి వారికి ఆరోగ్యశ్రీలో లేని జబ్బులకు చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ లకు అభ్యర్థించిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చేయూత నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ అధ్యక్షుడు పీవీఆర్, గౌతమ్ ప్రసాద్, ఘంటా కృష్ణమోహన్, సింగం వెంకన్న, అడపా కోటేశ్వరరావు, బర్మా శ్రీను, అంగిరేకుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

◆ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**అమరాపురం, మహానాడు:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్టు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, తెలుగు దేశం పార్టీ(టీడీపీ) నేత గుండుమల తిప్పేస్వామి అన్నారు. అమరాపురం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే, తిప్పే స్వామి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో తమ సమస్యలు తెలిపి, పరిష్కరించుకోవాలని సూచించారు.



పింఛను మంజూరు చేయాలని, కొత్త ఇల్లు మంజూరు, ఇళ్ల బిల్లులు అందించాలని, మంచినీరు, సాగునీరు, వన్ బి, అడంగల్, ఈ పాసు పుస్తకం, తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చినట్టు తెలిపారు. సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండమల తిప్పే స్వామి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్!

ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దేగల ప్రభాకరరావు

**తాడేపల్లి, మహానాడు:** రాష్ట్రాన్ని పరిశ్రమలకు చిరునామాగా మారుస్తానని, ప్రతీ ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ఉండేలా పని చేస్తానని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకరరావు అన్నారు. తాడేపల్లి లోని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్టంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యం గా పనిచేస్తామన్నారు. దేశంలో పరిశ్రమల కు దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ ఉండేలా నా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ముఖ్యమంత్రి విజన్ కు చేరుకునేలా పనిచేస్తామన్నారు.




ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జిల్లా అధ్యక్షుడు, తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఏపీఐడీసీ ఎం.డి వి.రఘునాద్ ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ సిబ్బంది ఎం.రామకృష్ణ, వై.యస్.యస్.సురేష్, సిహెచ్.దుర్గ ప్రసాద్, వై.కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహబూబాబాద్ గిరిజన ధర్నాకు వెళ్తున్న కేటీఆర్‌కు యాదాద్రి జిల్లా పోచంపల్లి మం.. కొత్తగూడం ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి..దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

## తీరనున్న వీధి కుక్కల బెడద!



**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళా మాధవి అసెంబ్లీలో చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం స్పందించింది. వీధి కుక్కల సమస్యపై అసెంబ్లీలో మాధవి గళమెత్తిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేప థ్యంలో కుక్కల బెడదను నివారించడంపై ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వీధి కుక్కలకు గర్భధారణ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీచేసింది. గుంటూరు నగర పాలక సంస్థ యంత్రాంగం కూడా తమ పనిని ప్రారంభించేసింది. నియోజకవర్గ వ్యాప్తంగా కుక్కలను పట్టుకొని, గర్భధారణ నియంత్రణ కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా వీధి కుక్కల సమస్యపై అసెంబ్లీలో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన గళ్ళా మాధవికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.



**జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం, గోపినేనిపాలెం గ్రామంలో పెనుగంచిప్రోలు మేజర్ కాలువలో పూడికతీత పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకృష్ణ, కర్ల నాగేశ్వరరావు, కామినేని కిషోర్,అలసకాని నవీన్, మన్నే నారాయణరావు, బొల్లం పురుషోత్తం, జిల్లేపల్లి సుధీర్ బాబు, బేతోలు, పథకముడి రంగయ్య, మన్నె నారాయణ (మిల్క్), నరేష్, రైతు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.**



**విఎంఆర్‌డిఎ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడానికి సాధారణ కార్యకర్తగా సైకిల్‌పై వి ఎం ఆర్ డి ఎ కార్యాలయానికి వచ్చిన ఎం.వి.ప్రణవ్ గోపాల్. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతగా టిడిపి పార్టీ గుర్తు అయిన సైకిల్‌పై వచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు.**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 26, ఆగస్టు 2023

## అన్నదాతకు అండ...ప్రభుత్వం లక్ష్యం!

- ఎమ్మెల్యే ఆనందబాబు

జంపని, మహానాడు: రైతుకు అండగా, భరోసాగా ఉండాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులందరికీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరు నియోజకవర్గం వేమూరు మండలం జంపని గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల ద్వారా వైసీపీ నాయకులు రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడ్డారని, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటుందన్నారు. 75 కిలోల వరి ధాన్యం బస్తా రూ.1740లకు ఈ కేంద్రాల ద్వారా రైతులను నుంచి కొనుగోలు చేయనున్నారని, రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేనా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి
## కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

- లోక్‌సభలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి
- సమాధానమిచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి

ఢిల్లీ,మహానాడు: దేశంలోని ఐల్యాండ్స్, తీరప్రాంతాలకు మాత్రమే పరిమితం కాకుండా క్రూయిజ్ టూరిజాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం నుంచి ప్రారంభం అయిన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆయన పలు పలు ప్రశ్నలను కేంద్రం ముందుంచారు. అందులో భాగంగా క్రూయిజ్ టూరిజంపై ప్రశ్నలు వేశారు.



క్రూయిజ్ టూరిజంలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దీని ప్రమో షన్ కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు/కార్యక్రమాలను వివరించాలని కోరారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాల న్నారు. అలాగే క్రూయిజ్ టూరిజం అభివృద్ధిలో భాగంగా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు/కార్యక్రమాల వివరాలు, 2024-25 బడ్జెట్లో క్రూయిజ్ టూరిజంకు సంబంధించి ప్రభుత్వం సరళమైన పన్ను విధానాన్ని ఏర్పాటు చేసిందా అని ప్రశ్నించారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. క్రూయిజ్ టూరిజంతో సహా పర్యాటక ప్రాంతాలు, ఉత్పత్తుల అభివృద్ధి మరియు ప్రచారం ప్రధానంగా సంబంధిత రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల బాధ్యత అని అన్నారు.

దానితో పాటు పర్యాటక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా, వెబ్సైట్లతో సహా వివిధ మాధ్యమాల ద్వారా పర్యాటకాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో క్రూయిస్ టూరిజం అభివృద్ధికి వీలు కల్పించే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి, సమన్వయం కోసం అన్ని ప్రధాన ఓడరేవుల ప్రతినిధులు, వాటాదారులతో పర్యాటక మంత్రిత్వ శాఖ, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా క్రూయిస్ టూరిజంపై టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు.

పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ఏజెన్సీలకు సహాయం' పథకం కింద క్రూయిజ్ టూరిజం, నదుల వెంబడి పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు పర్యాటక మంత్రిత్వ శాఖ సహాయాన్ని అందిస్తుందన్నారు. అదనంగా, పర్యాటక మంత్రిత్వ శాఖ స్వదేశ్ దర్శన్ పథకం కింద కోస్టల్ సర్క్యూట్ ను పదిహేను మేజర్ సర్క్యూట్లలో ఒకటిగా గుర్తించిందన్నారు. క్రూయిజ్ భారత్ మిషన్ 2024 సెప్టెంబర్లో ప్రారంభించబడిందన్నారు.

అలాగే పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలో డిమాండ్ ఆధారిత శిక్షణా కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర బడ్జెట్ 2024-25 లో దేశీయ క్రూయిజ్ షిప్ కార్యకలాపాల కోసం ప్రత్యేక పన్నుల విధానాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామన్నారు.

దేశంలో అలాంటి నౌకలను నిర్వహించే సంబంధిత కంపెనీ నుండి స్వీకరించబడిన క్రూయిజ్ షిప్ల యాజమాన్యాలకు మినహాయింపు ఉంటుందన్నారు.


## మంత్రి లోకేష్‌ను కలిసేందుకు మోకాలిపై దుర్గగుడి మెట్లెక్కిన యువకుడు

- సాయికృష్ణను పిలిపించి మాట్లాడిన మంత్రి
- వైసీపీ పాలనలో తీవ్ర వేధింపులు ఎదుర్కొన్న యర్రంశెట్టి వెల్లడి

ఉండవల్లి, మహానాడు: వైసీపీ పాలనలో తీవ్ర వేధింపులు ఎదుర్కొన్న కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం చౌడవరానికి చెందిన యర్రంశెట్టి సాయికృష్ణను మంత్రి నారా లోకేష్ పిలిపించి మాట్లాడారు. ఈ నెల ఎనిమిదోతేదీన మంత్రి లోకేష్ ను కలిసేలా అనుగ్రహించాలంటూ సాయికృష్ణ మోకాలిపై దుర్గగుడి మెట్లెక్కాడు. తన ఆకాంక్షను ఎక్స్ ద్వారా తెలియజేయడంతో మంత్రి తక్షణమే స్పందించారు. ఉండవల్లి నివాసంలో సోమవారం సాయికృష్ణను పిలిపించి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.




వైసీపీ పాలనలో అప్పటి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పిల్లి సుభాష్ చంద్రబోస్ దమనకాండపై ప్లకార్డుల ద్వారా శాంతియుతంగా నిరసన గళం వినిపించాడు. ప్రజాసమస్యలపై కరపత్రాలు పంచాడు. దీంతో వైసీపీ ప్రభుత్వం అతడి ఇంటికి విద్యుత్ సరఫరాను నిలిపివేసి తీవ్రంగా



వేధించింది. సాయికృష్ణ ఉద్యోగం కూడా కోల్పోవాల్సి వచ్చింది.

ప్రజా ప్రభుత్వం కొలువుదీరడంతో అతని కోరిక నెరవేరింది. సాయికృష్ణ పోరాటాన్ని మంత్రి అభినందించారు.

## సర్కార్ నిర్లక్ష్యంతోనే విద్యార్థిని బలి

- కలుషిత ఆహారంతో రోజుకో చోట ఆస్పత్రి పాలవుతున్న విద్యార్థులు
- 11 నెలల్లో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు
- విద్యార్థిని శైలజ మృతికి బాధ్యత వహిస్తూ సర్కార్ వారి కుటుంబానికి అండగా నిలువాలి
- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

హైదరాబాద్: ఎంతో భవిష్యత్ ఉన్న వాంకిడి గిరిజన గురకుల విద్యార్థిని శైలజ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యానికి బలైందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివి వారి కుటుంబానికి అండగా నిలవాల్సిన విద్యార్థిని ఈ విదంగా విగతజీవి మారడం దురదృష్టమన్నారు.

కావాలనే రేవంత్ రెడ్డి సర్కార్ కొన్ని కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాసేందుకు కేసీఆర్ స్థాపించిన గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. 25 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ మీద విద్యార్థిని అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబు చెప్పాలన్నారు.



రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే 42 మంది విద్యార్థులు ప్రాణాలు కొల్పోయారని మండిపడ్డారు. నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక మూల కలుషిత ఆహారంతో విద్యార్థులు ఆస్పత్రుల పాలు అవుతున్న ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు.

వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టకుండా అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం వల్లే ఈఘోరం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థినీ మరణానికి బాధ్యత వహిస్తూ వారి కుటుంబానికి అండగా నిలువాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలే

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,మహానాడు: కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పరిపాలన మరో పేదబిడ్డ ప్రాణం తీసింది. కన్నతల్లికి కడుపు కోత మిగిల్చింది. వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురై 20 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి శైలజ మరణ వార్త నన్ను ఎంతగానో కలచి వేసింది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది ప్రాణాలు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ పాఠశాలలో కనీసం బుక్కెడు బువ్వ కూడా పెట్టకుండా , పదకొండు నెలల్లో 43 మంది విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలే..

## గిరిజన విద్యార్థి శైలజ మరణం ప్రభుత్వం హత్యే

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు: ఏడాది పాలనతో గురుకులాల విద్యను దిగజార్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరెస్ట్ శిఖరం అంత ఎత్తుగా ఎదిగిన గురుకులాల ప్రతిష్టను కాంగ్రెస్ భ్రష్టు పట్టించింది. ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదో ఒక గురుకుల పాఠశాల, వసతిగృహంలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం సమీక్షించడం లేదు. విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదు. శైలజ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. గిరిజన విద్యార్థి శైలజ మరణం ప్రభుత్వం హత్యే.

## గురుకుల విద్యార్థిని మృతికి కారణం ముమ్మాటికీ రేవంత్ ప్రభుత్వమే

- మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్,మహానాడు: రేవంత్ సర్కారు నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి. మీ ప్రాణాలు బలి తీసుకున్న పాపం.. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ను వెంటాడు తది. 25 రోజులుగా నువ్వు వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ.

ఆ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చిండు సీఎం. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చు కోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్ను మూయటం కలిచి వేస్తున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది.

వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చింది. నిమ్స్ ఆసుపత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలోనూ సర్కారు పూర్తి వైఫల్యం చెందింది.

చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశ్యంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి బాధ్యత వహించి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## 28 సార్లు పోయినవ్.. 28 రూపాయలు తీస్కరాలే!

- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ ఢిల్లీ టూర్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రం

హైదరాబాద్,మహానాడు: పెండ్లికి పోతున్నవో, పేరంటానికి పోతున్నావో, సావుకు పోతున్నావో, 28 సార్లు పోయినవ్. 28 రూపాయలు తీస్కరాలేదు అని తెలంగాణ పౌరులుగా అడగడం మా బాధ్యత. రాజ్యాంగబద్ధంగా మినహా ఈ ఏడాదిలో అదనంగా కేంద్రం నుండి ఒక్క రూపాయి తెచ్చింది లేదు. ఈడీ దాడుల నుండి తప్పించుకోవడానికి ఫైవ్ స్టార్ హోటల్లో చీకట్లో కాళ్లు పట్టుకున్నదెవరో ?



ఈడీ చేసిన దాడులు కనీసం బయటకు ప్రకటించకుండా ఎవరి కాళ్ళు పట్టుకుని తప్పించుకున్నారో? మీ బడెబాయ్ చోటే మియాల వ్యవహారం ఎవరికి తెలుసు పిట్టల దొరా? పోరాటం మా తెలంగాణ రక్తంలో ఉంది. మేము నీలా ఎన్నడూ ఢిల్లీ గులాములం కాదు. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది. కొట్లాడి తెచ్చిన తెలంగాణను తెర్లు చేయాలని ప్రయత్నించి పట్టుబడిన ఓటుకునోటు చరిత్ర నీది. కానీ మా జెండా మా ఎజెండా ఎన్నటికీ తెలంగాణ అభివృద్ధి.

## నరసాపురం లేస్‌కు భౌగోళిక సూచిక గుర్తింపు

- కేంద్ర మంత్రి నుండి సంయుక్తంగా ధృవీకరణ అందుకున్న రేఖారాణి, నాగరాణి

ఢిల్లీ,మహానాడు: నరసాపురం లేస్‌కు భౌగోళిక సూచిక (జిఐ) ధృవీకరణ అందుకోవటం సంతోష:గా ఉందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. భౌగోళిక సూచితో అంతర్జాతీయ గుర్తింపు సాధించినట్లు అయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేనేత ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ సహకారంతో సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా వీరిరువురు సంయుక్తంగా భౌగోళిక సూచి ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు.



కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ లింకేజి, బ్రాండింగ్ ప్రమోషన్ లక్ష్యంగా జౌళి ఉత్పత్తులపై అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖారాణి మాట్లాడుతూ దేశీయ జౌళి పరిశ్రమలో అంతర్ భాగంగా చేతితో నేసిన, తయారు చేసిన వస్త్రాలు భౌగోళిక సూచిక నమోదిత ఉత్పత్తులలో అగ్రగామిగా ఉన్నాయన్నారు. జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులతో వేలాది మంది నేత కార్మికులు, కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వగలుగుతామని వివరించారు. స్థిరమైన మార్కెట్ అనుసంధానాన్ని అందించడానికి ఈ గుర్తింపు ఉపకరిస్తుందన్నారు.

దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 8 జౌళి చేతి ఉత్పత్తుల్లో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లేసుకు జిఐ గుర్తింపు లభించటంలో కార్మికులు, ఉత్పత్తి దారులు ఎగుమతి దారుల నిరంతర కృషి దాగి ఉందని కలెక్టర్ నాగరాణి వివరించారు. "నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" కు కేంద్ర జౌళి శాఖ నుండి జిఐ సర్టిఫికేట్‌ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ గుర్తింపుతో పాటు, రాష్ట్రంలో జిఐ గుర్తింపు పొందిన ఉత్పత్తుల్లో ఒకటిగా నిలవడానికి కారణమైన వారందరికీ ఈ గుర్తింపు మరింత భరోసాను ఇస్తుందన్నారు.

వర్క్ షాపులో భాగంగా భౌగోళిక సూచి రావటానికి ముందు, తరువాత అన్న అంశాలపై లోతైన చర్చ సాగిందని, ఫలితంగా ఈ ఉత్పత్తుల అభివృద్ధికి రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసే దిశగా అడుగులు పడ్డాయన్నారు. కార్యక్రమంలో :హస్త కళల ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ నుండి అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కెవిన్ తులసీ రావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, ఎగుమతిదారులు, వాటి సంస్థలు, నమోదిత యజమానులు, జిఐ యొక్క అధీకృత వినియోగదారులు, ఈపీసీల ప్రతినిధులు, పౌర సమాజ సంస్థలు, పరిశోధనా సంస్థలు పాల్గొన్నాయి.

## స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం

- ఇటలీకి చెందిన కేర్ టు యాక్షన్ సంస్థ సహకారంతో నిర్మించిన మోడ్రన్ అంగన్వాడీ స్కూల్ ప్రారంభించిన గుడివాడ ఎమ్మెల్యే రాము, ప్రముఖ బాలీవుడ్ యాక్టర్ కబీర్ బేడి
- ప్రజలకు మంచి చేయాలనుకునే సంస్థలకు... రాము లాంటి ప్రజా ప్రతినిధుల సహకారం ఎనలేనిది: యాక్టర్ కబీర్ బేడీ

గుడ్లవల్లేరు,మహానాడు: రాష్ట్రంలోని పేద వర్గాలకు ఆర్థిక ప్రగతిని చేకూర్చేలా కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో.. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అందిస్తున్న సహకారం అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

ఇటలీకి చెందిన కేర్ టు యాక్షన్ సంస్థ సహకారం రూ.30 లక్షల నిధులతో గుడ్లవల్లేరు మండలం ఇందిరానగర్ లో నిర్మించిన అంగన్వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ప్రముఖ బాలీవుడ్ నటుడు కబీర్ బేడి, ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు సోమవారం ఉదయం ప్రారంభించారు.

అనంతరం ప్రైమరీ పాఠశాలలోని ఇతర విభాగాలను సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆహ్లాదకరమైన వాతావరణం మరియు సదుపాయాలను నాయకులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా గుడివాడలో ప్రజలకు మంచి చేసే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కేర్ సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. కేర్ టు యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మంచి కార్యక్రమంలో



ఇండియా స్టైలిష్ లెజెండరీ యాక్టర్ కబీర్ బేడి గుడ్లవల్లేరు రావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.

కేర్ సంస్థ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని.. ప్రజల మంచి కోసం పనిచేస్తున్న వారితో కలిసి నడిచేందుకు తాను సిద్ధం ఉన్నానని సభాముఖంగా ఎమ్మెల్యే రాము ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రకటనతో కేర్ సంస్థ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజలకు మేలు చేయాలనుకునే తమలాంటి సంస్థలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లాంటి ప్రజాప్రతినిధులు సహకారం ఉంటే... ప్రజలకు మేలు చేసేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉంటుందని బాలీవుడ్ యాక్టర్ కేర్ సంస్థ గ్లోబల్ అంబాసిడర్ కబీర్ బేడి అన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్..కేర్ టు యాక్షన్ సంస్థ గ్లోబల్ అంబాసిడర్ రోమినా పవర్, ప్రతినిధులు రోసారియో జక్కా,టిజియానా స్టాఫోలనీ,పర్వీన్ దుసంజ్,టిజియానా నిన్ని,యారి కారిస్సీ,కార్మెలా లిండా మోండెల్లి,డారియో బియాంచిని,కళామణి, మండల కూటమి పార్టీల నాయకులు పొట్లూరి రవి ,జంగం మోహనరావు, చాపరాల బాలాజీ,వల్లభనేని వెంకట్రావు,బొర్రా నాగేశ్వర రావు వల్లభనేని సుబ్బారావు, పొలవరపు వెంకట్రావు పళ్ళెం నరసింహారావు ,చాపరాల రాజా , పరంధామయ్య, దివ్య చౌదరి, శశికళ కళ్యాణపు నవాబు, నాగూర్, శాయన శ్రీహరి, రావాడ గోపాల్, దాసరి మల్లి, తుమ్మపూడి నాని, నాగేశ్వరావు పలువురు మండల ప్రముఖులు, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 26, ఆగస్టు 2023 ||















## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్న

# భర్తపై చర్యలు తీసుకోవాలి

- **తనఖా భూమిని స్వాధీనం చేసుకున్నారు, న్యాయం చేయండి**
- **మంత్రి నారా లోకేష్ 46వ రోజు ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ**
- **సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ**

**అమరావతి, మహానాడు:**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు విన్నపాలు వెల్లువెత్తాయి. నెల రోజులకు పైగా విరామం తర్వాత ఉండవల్లిలోని నివాసంలో 46వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. దీంతో ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సమస్యలను ఆయా శాఖలకు పంపి పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పలు విజ్ఞప్తులపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

### తనఖా భూమిని స్వాధీనం చేసుకున్నారు, న్యాయం చేయండి

కుటుంబ అవసరాల కోసం తనఖా పెట్టిన తమ 3.10 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని అన్యాయం చేశారని తాడేపల్లికి చెందిన గరుకు కృష్ణకుమారి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. స్త్రీధనం కింద నా తల్లిదండ్రులు చిలువూరులోని 3.10 ఎకరాల భూమిని రాసిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు, పిల్లల చదువుల నిమిత్తం ఆ భూమిని ఇప్పటం గ్రామానికి చెందిన మున్నంగి మధుసూదన్ రెడ్డి వద్ద తాకట్టుపెట్టి రుణం తీసుకున్నాం. కరోనా సమయంలో తీసుకున్న రుణానికి వడ్డీ చెల్లించలేకపోయాం. ఇప్పుడు వడ్డీతో సహా రుణం చెల్లిస్తామని, తమ భూమి పత్రాలు అప్పగించాలని కోరగా.. భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని మున్నంగి మధుసూదన్ రెడ్డి బెదిరిస్తున్నారని మంత్రి వద్ద కన్నీటిపర్యంతమయ్యారు. భూమి విలువ పెరగడంతో అన్యాక్రాంతం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

- అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమకు ఇంటి స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన షేక్ రోజా విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఎన్నిమార్లు కోరినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో సాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- తీసుకున్న అప్పునకు పొలం రాసివ్వాలంటూ పెదవడ్లపూడికి చెందిన అన్నే కృష్ణహర్ష, అన్నే కృష్ణ వినోద్ వైసీపీ నేత దేవినేని అవినాష్ పేరు చెప్పి బెదిరిస్తున్నారని చినవడ్లపూడికి చెందిన వెనిగళ్ల వెంకట శివరావు ఫిర్యాదు చేశారు. అక్రమ కేసులతో వేధిస్తుండటంతో మానసిన వేదన అనుభవిస్తున్నామని, విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.
- ఉన్నత చదువులు చదివిన తమ పిల్లలకు ఉద్యోక అవకాశం కల్పించాలని తాడేపల్లికి చెందిన బెజ్జం రామకృష్ణారావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- దివ్యాంగుడినైన తాను కుటుంబ పోషణ కోసం ఏదైనా చిన్న వ్యాపారం చేసుకునేందుకు ఆర్థికసాయం చేయాలని యర్రబాలెంకు చెందిన మంద్ర నాగేశ్వరరావు కోరారు. పరిశీలించి తగిన సాయం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

### రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

- తమ వద్ద తీసుకున్న రుణం చెల్లించకుండా చంపుతామని బెదిరిస్తున్నారంటూ విజయవాడ కానూరుకు చెందిన ఆధ్యాత్మభట్టరు మాధవి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. 2016 ఏడాదిలో పెద్దముత్తేవి గ్రామంలో శ్రీకృష్ణాశ్రమం నిర్వాహకుడు ఎమ్.వి.ఎల్.ఎన్ సీతారాం, వారి కుమారుడు వాసుదేవ కృష్ణ చరణ్ మావద్ద రూ.78 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఇప్పటివరకు పూర్తి రుణం చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు ప్రాణరక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం అబ్బరాజుపాలెంలో వారసత్వంగా సంక్రమించిన తమ భూమిని ఇతరుల పేరుతో రాజధాని అమరావతికి భూసమీకరణ కింద ఇచ్చారని, విచారించి తగిన న్యాయం చేయాలని జమ్ముల శైలజ, వీరమాచినేని సుజన విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- వైసీపీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అయిన తన భర్త గత ప్రభుత్వ అండతో టీడీపీ నేతలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి దుర్భాషలాడారని, ప్రశ్నించిన తనను ఇబ్బందులకు గురిచేస్తున్నాడంటూ ఏలూరు జిల్లా శ్రీరామవరానికి చెందిన కామిరెడ్డి జయశ్రీ ఫిర్యాదు చేశారు. వైసీపీ అండదండలతో తన భర్త కామిరెడ్డి వెంకట నర్సింహారావు కూటమి ప్రభుత్వంపైనా, టీడీపీ నేతలపైనా సోషల్ మీడియాలో నిత్యం అసభ్యపదజాలంతో దూషణలకు దిగుతున్నారు. టీడీపీకి మద్దతుగా నిలిచినందుకు తనను వేధింపులకు గురిచేస్తున్నారని, విచారించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- ఎన్టీఆర్ జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో తన 0.92 ఎకరాలకు పట్టాదారు పాస్ బుక్ మంజూరు చేయాలని గరిమెళ్ల వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడినైన తాను అధికారుల తప్పిదంతో పాస్ బుక్ కోసం గత పదేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- మీ–సేవ ఆపరేటర్లను తగిన విధంగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ మీ–సేవ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వాట్సాప్ సేవల్లో మీ–సేవ ఆపరేటర్లకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు
- విజయవాడలో నోట్‌బుక్స్ తయారీ పరిశ్రమ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటోందని, ఈ పరిశ్రమపై ఆధారపడ్డ పదివేల కుటుంబాలను తగిన విధంగా ఆదుకోవాలని విజయవాడ బుక్ బైండింగ్ లేబర్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.








































జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ మంగళవారం 26, ఆగస్టు 2023 ॥

## పి.ఎమ్.-ఎస్.హెచ్.ఆర్.ఐ పాఠశాలకు విడుదల చేసిన నిధులపై ప్రశ్నించిన ఎంపికేశినేని శివనాథ్



**ఢిల్లీ:** పి.ఎమ్.-ఎస్.హెచ్.ఆర్.ఐ (PM-SHRI) పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎంపిక చేయబడిన పాఠశాలల వివరాలు, ఆ పాఠశాలల అభివృద్ధికి జిల్లాల వారీగా మంజూరు చేసిన నిధులు, వాటి వినియోగం తెలపాలని పలు పశ్నలు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సోమవారం పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పాఠశాల విద్య ,అక్షరాస్యత విభాగం ను ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి బదులిస్తూ పి.ఎమ్.-ఎస్.హెచ్.ఆర్.ఐ పథకం కింద పాఠశాలలు భారత జాతీయ విద్యా విధానం (NEP) 2020 లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించ బడ్డాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 855 పాఠశాలలు ఎంపిక కాగా, వాటిలో ప్రాథమిక పాఠశాలలు- 35, ప్రాథమికోన్నత పాఠశాలలు -27, సెకండరీ పాఠశాలలు -658, సీనియర్ సెకండరీ పాఠశాలలు - 135 పారదర్శకంగా ఎంపికి చేసినట్లు చెప్పారు. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 855 పి.ఎమ్.-ఎస్.హెచ్.ఆర్.ఐ పాఠశాలల కోసం 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో రాష్ట్ర కేంద్ర వాటాలు కలుపుకొని మొత్తం 1056.44 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మొత్తంలో కేంద్ర వాటా 633.88 కోట్లు, ఇందులో మొత్తం 293.66 కోట్లు ఆంధ్రప్రదేశ్‌లోని పి.ఎమ్.-ఎస్.హెచ్.ఆర్.ఐ పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధికి నాన్ రికరింగ్ ఫండ్‌గా మంజూరు చేయబడినట్లు తెలిపారు.



## పేదోడికి మళ్ళీ పట్టెడన్నం

◆ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ:** ఎంతో మంది పేదలు తినడానికి తిండి లేక పస్తులు పడుకుంటున్న సందర్భాలు ఉన్నాయని, అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామనే సంతోషం తనకు ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు. సోమవారం నందిగామ పురపాలక రైతు బజార్ వద్ద ఉన్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సందర్శించి పేదలకు స్వయంగా వడ్డించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2014-2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైకాపా ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం తాజాగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు.

పేదోడికి మళ్లీ పట్టెడన్నం అందిస్తోందన్నారు. పేదలకు అన్నం పెట్టే ఈ మంచి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని సౌమ్య పిలుపునిచ్చారు. తమ వంతుగా ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ విశాఖ పర్యటన రద్దు



**విశాఖ,మహానాడు:** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దైంది.. ఈ నెల 29న జరగాల్సిన మోదీ పర్యటన తుఫాను హెచ్చరికల కారణంగా రద్దైనట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా అనకాపల్లి పూడిమడక లోని ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ శంకుస్థాపన, కొన్ని రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులను జాతికి అంకితం చేయాల్సి ఉంది. ఏయూ కళాశాల మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ కూడా నిర్వహించాల్సి ఉంది..

## ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదిలీలపై ఇరు రాష్ట్ర ఉద్యోగ ఎన్జీవోలు సంప్రదింపులు

**హైదరాబాద్,మహానాడు:**

టీఎన్జీవో భవనంలో జరిగిన అంతరాష్ట్ర ఉద్యోగ బదిలీల సమావేశంలో టీఎన్జీవో, ఏపీఎన్జీవో నాయకులు పాల్గొనడం జరిగింది. 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఆప్షన్ లేని జిల్లా, జోనల్ ,మల్టీ జోనల్ క్యాడర్లకు చెందినటువంటి స్థానికేతర ఉద్యోగులు ఇప్పటికీ తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విధులు నిర్వహిస్తున్నారు . వీరంతా ఆయా రాష్ట్రాల్లో రిజర్వేషన్ కోల్పోవడం ,వారి పిల్లల స్థానికత కోల్పోవడం, ప్రభుత్వం వారు జారీ చేసిన హెల్త్ కార్డులు తల్లిదండ్రు



లకు పని చేయకపోవడం, ఫీజు రియంబర్స్మెంట్ ఆయా రాష్ట్రాలలో వర్తించకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని, ఇరు రాష్ట్ర ఉద్యోగులు టీఎన్జీవో ప్రెసిడెంట్ మారం జగదీశ్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ , ఏపీఎన్జీవో ప్రధాన కార్యదర్శి పురుషోత్తమ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ రమణ సాయిరాం వద్ద ఇరు రాష్ట్ర బదిలీ ఉద్యోగ యూనియన్ (nlta, tnewsa) ప్రతినిధులు తమ బాధలు తెలియజేస్తూ వారు ముందు వాపోయారు. త్వరలో ఇరు రాష్ట్ర ముఖ్యమంత్రులను కలిసి ఈ సమస్యను పరిష్కారం చేస్తామని tngo, apngo ఉద్యోగ ప్రతినిధులు తెలియజేశారు.

## ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా యాగంటి వెంకట గోపి

**విజయవాడ,మహానాడు:**

నవంబర్ 22,23,24న గోరఖ్పూర్‌లో జరిగినటువంటి ఏబీవీపీ 70వ జాతీయ మహాసభల్లో విజయవాడకు చెందిన యాగంటి వెంకట గోపి ని జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి బాధ్యత అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈయన ఇంతకుముందు ఎన్నో విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు గతంలో విజయవాడ నగర కార్యదర్శిగా, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్‌గా కూడా భాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడే తత్వం ఉన్న వ్యక్తి.

## శక్తివంతమైన భారత రాజ్యాంగం

◆ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్,మహానాడు:**

రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల కన్నా పాలకుల స్వీయ నైతికతే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుందని చెప్పిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంతఃకరణశుద్ధితో ఆచరిస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు.

రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26, జాతీయ న్యాయ దినోత్సవం) సందర్భంగా రాజ్యాంగం రూపకల్పనకు సుదీర్ఘ కాలం శ్రమించిన మేధావుల కృషిని మంత్రి సురేఖ స్మరించుకున్నారు. భారత రాజ్యాంగానికి ఆమోదం లభించిన నవంబర్ 26 భారతదేశ ప్రజలందరికీ ఎంతో ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. స్వాతంత్ర్యానంతరం దశ దిశ లేని భారతదేశానికి నూతన రాజ్యాంగంతో జవసత్వాలు సమకూరి, గొప్పగా పురోగమించిందని అన్నారు.

భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మొదలు పలు కమిటీలకు చైర్మన్ లుగా వ్యవహరించిన జవహర్ లాల్ నెహ్రూ, పటేల్, జెబి కృపలాని వంటి వారి సమిష్టి కృషితో రూపొందిన భారత రాజ్యాంగం నేడు ప్రపంచంలోని శక్తివంతమైన రాజ్యాంగాల్లో ఒకటిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో మన రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను గౌరవించు కుంటూ, ప్రగతిశీల, శాంతియుత భారతాన్ని ఆవిష్కరించు కునేందుకు ప్రజలంతా ఏకం కావాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల వికాసానికై కాంగ్రెస్ ప్రభుత్వం 'పనుల జాతర'ను నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ. 2,750 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు.

## దేవుడి సామగ్రి కొట్టేసిన వ్యక్తికి ఆలయ ట్రస్టీ పదవి!

- గోపిరెడ్డి అనుచరులపై జ్యుడిషియల్ ఎంక్వైరీకి డిమాండ్
- జగన్ ప్రభుత్వంలో భూ అక్రమాలపై పలువురు బాధితుల మొర
- వైసీపీ ప్రభుత్వం ఫీజు చెల్లించకపోవడంతో ఇబ్బందులు
- తన కొడుకు చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఓ తల్లి ఫిర్యాదు






**మంగళగిరి, మహానాడు:**

ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి చైర్ పర్సన్ పీతల సుజాత, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రిష్వంత్ లు అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు విని పరిష్కరించేందుకు కృషి చేశారు.

- నరసరావుపేట స్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి గుడిలో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండదండలతో ధ్వజస్తంభం, దానికి సంబంధించిన ఇత్తడి సామన్లను దొంగిలించి అమ్ముకున్న వ్యక్తులపై జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయాలని.. సామన్లు కొట్టేసిన వ్యక్తికి ఆలయ ట్రస్టీగా నియమించారని అతడిని తొలగించాలని పట్టణానికి చెందిన సూలం రమేష్ అనే వ్యక్తి నేతలకు విజ్ఞప్తి చేశారు.
- జగన్ ప్రభుత్వంలో రీ సర్వే జరిగినప్పుడు అధికారులకు లంచం ఇచ్చి దొంగ పాస్ పుస్తకాలు చేయించుకుని తమ వారసత్వ భూమిని కె. నాగేష్ నాయక్ అనే వ్యక్తి తన







పేరుపై ఆన్ లైన్ చేయించుకున్నారని.. ఆ భూమి వంద సంవత్సరాల నుండి తమ ఆధీనంలో ఉందని.. అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని నంద్యాల జిల్లా పాములపాడు మండలం భానుముక్కల గ్రామానికి చెందిన చిన్న నాగన్న విజ్ఞప్తి చేశారు.
- నంద్యాల జిల్లా ప్యాపిలికి చెందిన రాం గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తాను టీడీపీలో తిరుగుతున్నానని తనపై వైసీపీ నాయకులు అక్రమ కేసులు పెట్టారని.. వాటిని తొలగించేలా చూడాలని అలాగే.. తనకు ఉపాధి కల్పించాలని నేతలకు అర్జీ ఇచ్చి వేడుకున్నారు.
- డబ్బులు తీసుకుని అక్రమంగా రికార్డులు మార్చిన వీఆర్వోపై చర్యలు తీసుకుని.. తమ భూమి తమకు దక్కేలా చూడాలని కాకినాడ జిల్లా రౌతుల పూడి మండలం మల్లవరం గ్రామానికి చెందిన యొన్ముల చిట్టెమ్మ అనే మహిళ గ్రీవెన్స్‌లో నేతలకు విజ్ఞప్తి చేశారు.
- విశాఖపట్నం తిక్కవానిపాలెంకు చెందిన యశోద విజ్ఞప్తి చేస్తూ..హాసిని అనే అమ్మాయి కనిపించకపోవడంతో తన కొడుకును పోలీస్ స్టేషన్ ను కు తీసుకెళ్లి.. తన కొడుక్కి ఆ అమ్మాయి గురించి ఏమీ తెలియకపోయినా దారుణంగా కొట్టారని.. దాంతో తన 19 ఏళ్ల కొడుకు చనిపోయారని.. తన కొడుకు చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆమె గ్రీవెన్స్ లో నేతలను వేడుకుంది.
- కృష్ణా జిల్లా కోడూరు మండలం లింగారెడ్డి పాలెం దళితవాడ గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తూ.. దాసరి రామయ్య అనే వ్యక్తి పంచాయతీ రోడ్డుకు కర్రలను అడ్డంగా కట్టి ప్రజలను రోడ్డుపై తిరగనీయకుండా ఇబ్బందికి గురిచేస్తున్నారని.. అతనిపై చర్యలు తీసుకుని దారికి ఉన్న ఆడ్డంకి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.
- పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఇజ్జపురెడ్డి తేజో సౌందర్యవాణి విజ్ఞప్తి చేస్తూ.. తాను భీమవరంలోని బీవీ కాలేజ్ లో ఎంసీఏ పూర్తి చేశానని.. గత ప్రభుత్వం తనకు చెల్లించాల్సిన ఫీజు చెల్లించకపోవడంతో కాలేజీ వారు తన సర్టిఫికేట్లు ఇవ్వడంలేదని.. దయచేసి తన సర్టిఫికేట్లు ఇప్పించాలని వేడుకుంది.
- ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం యస్. కొత్తల్లో గ్రామానికి చెందిన చిన్న వెంకటరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువులకు మినీ గోకులం పథకంలో భాగంగా తాను రేకుల షెడ్ నిర్మించుకున్నానని.. కాని తనకు ఇంతవరకు ఎటువంటి బిల్లు రాలేదని.. దాయచేసి తనకు బిల్లు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. అలాగే తమ చెరువులో చిల్ల చెట్లు పెరగడం వలన అక్కడ పందులు చేరి సమీప పంటపొలాలను నాశనం చేస్తున్నాయని.. చెరువులోని చిల్ల చెట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.



శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఫ్రైడేటి నందు 33/11KV విద్యుత్ ఉపకేంద్రంకు భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత



**తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ చైర్మన్ బీఆర్ నాయుడుని అమరావతి రైతుల జేసీసీ కోఆర్డినేటర్ & అమరావతి సమీకరణ రైతు సమాఖ్య అధ్యక్షులు మాదల శ్రీనివాసు కలిసి టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందించారు.**



**ఢిల్లీ విచ్చేసిన జనసేనపార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో సాదరంగా ఆహ్వానించిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి**

## జగన్‌ది కుటుంబాన్ని చంపి అనాథనయ్యానని ఏడ్చేరకం!

- చీఫ్ విప్ జీవీ



**వినుకొండ, మహానాడు:** చేజేతులా కుటుంబాన్ని చంపుకొని జడ్జి ముందు అనాథనయ్యాను కరుణించమని ఏడ్చేరకం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అయిదేళ్ల పాటు అధికారాన్ని అడ్డం పెట్టుకుని విద్యావ్యవస్థతో చెడుగుడు ఆడుకుని ఇప్పుడు మొసలి కన్నీళ్లు కార్చడమే అందుకు నిదర్శనమన్నారు. కేవలం అయిదేళ్లలో రాష్ట్రాన్ని 50 ఏళ్లు వెనక్కి తీసుకుని వెళ్లిన జగన్ అరాచకాలకు ముందుగా బలైపోయింది విద్యావ్యవస్థనే అని విమర్శించారు.

విద్యార్థులకు ఫీజు రీ యింబర్స్ మెంట్ బకాయిలు, పాఠశాల విద్యలో సమస్యలు అంటూ జగన్ రాద్ధాంతం చేస్తున్నారంటూ దిగిపోయే నాటికి ఫీజు బకాయిలు రూ. 3,480 కోట్లు ఉన్నాయన్నారు.

వాటితోపాటు పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించి రూ.వెయ్యి కోట్లు, చిన్నారుల చిక్కీలు, కోడిగుడ్లకు కూడా రూ.178 కోట్లు, పిల్లలకు కుట్టు కూలికి ఇవ్వాల్సిన రూ.65కోట్లు కూడా ఇవ్వకుండా పోయారన్నారు.

## రాష్ట్రంలో తొలి కంటైనర్ ఆసుపత్రి ప్రారభం

◆ మౌలిక వసతులు కల్పిస్తాం..డోలీ మోతలు తప్పిస్తాం...

◆ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**పార్వతీపురం,మహానాడు:**

రాష్ట్రంలోని గిరిజన ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని, అందులో భాగంగా తొలి కంటైనర్ ఆసుపత్రిని ప్రారంభించి గిరిజనుల డోలీ మోతలకు స్వస్తి పలికినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. సాలూరు మండలం కరడవలసలో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటుచేసిన గిరి ఆరోగ్య కేంద్రం (కంటైనర్ ఆసుపత్రి)ను సోమవారం ఉదయం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో తొలి కంటైనర్ ఆసుపత్రిని ప్రాంతీయ ఆరోగ్య సేవల కోసం ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు.

ప్రాంతీయ గిరిజన గ్రామాలు, కొండ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా, దీనిని రూపొందించడం జరిగిందని తెలిపారు. సుమారు 2,000 మంది ప్రక్కన గల గ్రామాల నివాసితుల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఇది ముందడుగుగా భావించాలని అన్నారు. బెల్లపాక,బొడ్డపాడు, నరింజ పాడు, కరడవలస, కరడకోటవలస (సాలూరు మండలం)తో పాటు చాకిరేవు వలస, కంకనపల్లి, ఆజూరు, కుంబివలస (పాచిపెంట మండలం) గ్రామాలకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి వివరించారు.

ప్రాథమిక వైద్య సంరక్షణ కోసం గ్రామీణులు చాలా దూరం ప్రయాణించాల్సిన అవసరాన్ని ఇది తగ్గిస్తుందని గుర్తుచేశారు. ఇందులో వారానికి ఒకసారి వైద్యాధికారి ఓ.పి.సేవలు అందిస్తారని, నెలకి రెండు సార్లు రెండు, నాలుగు బుధవారాల్లో 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఇక్కడికి వస్తుందని చెప్పారు. ఏఎన్ఎం, ఎం.ఎల్.హెచ్.పి వారానికి మూడు సార్లు ఇక్కడ ఓపి సేవలు నిర్వహిస్తారని తెలిపారు. ఆశా కార్యకర్త ప్రతిరోజు ఇక్కడ అందుబాటులో ఉంటారుని, 105 రకాల మందులు అందుబాటులో ఉంచామని ఆమె పేర్కొన్నారు.రక్తపోటు, మధుమేహానికి సంబంధించిన మందులు ఇక్కడ తీసుకోవచ్చుని, అలాగే గర్భిణీ స్త్రీలకు కూడా సేవలు అందుబాటులో ఉన్నట్లు ఆమె వివరించారు.



గర్భిణీలలో రక్తహీనత కలిగిన వారికి ఐరన్ టాబ్లెట్లు అందుబాటులో ఉంటాయని, వారు ఆసుపత్రికి వెళ్లే అవసరం లేకుండా, ఐరన్ - ఇంజక్షన్లు ఇక్కడే ఎక్కించబడతాయని తెలిపారు. నెలకు ఒకసారి గర్భిణీలకు ఇక్కడ తనిఖీలు, రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా మలేరియా, డెంగ్యూ,షుగర్, రక్తసాత, హెపటైటీస్, హెచ్ఐవి, నీటి తనిఖీ,టీబీ-కెల్ల, హెచ్బివి, ఐఓడిన్, యూరిన్, హెచ్సీజీ - కిట్, కంటి చూపు మొదలైన 14 రకాల పరీక్షలు ఇక్కడ చేస్తారని అన్నారు. అలాగే చిన్నపిల్లలకు టీకాలు వేసే కార్యక్రమం ఉంటుందని,

ప్రతి నెల రెండో శనివారం సార్వత్రిక రోగనిరోధకత కార్యక్రమం( UIP) నిర్వహించడం జరుగుతుందని మంత్రి వివరించారు.

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలకు స్వస్తిపలికి, వారికీ అందుబాటులో వైద్య సదుపాయాలుకల్పించాలనే లక్ష్యంతో గిరి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడ అన్ని రకాల పరీక్షలు చేయడమే కాకుండా మందులు ఇస్తారని తెలిపారు.

గిరి ప్రాంతాల్లో ముఖ్యంగా రక్తహీనత లోపం ఉందని, ఇందు కోసం ఎనీమియా యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటీ 15 రోజులకు ఒకసారి ఇక్కడ సమీక్షించుకొని, గర్భిణీలకు, బాలింతలకు, ఐదేళ్ల లోపు పిల్లలకు ఆరోగ్యం, పోషణ గురించి అవగాహన కల్పించబడుతుందని అన్నారు. కౌమార దశలో ఉన్న బాల బాలికలకు ప్రత్యేక ఆరోగ్య సదస్సు ఇక్కడ నిర్వహించబడుతుందని, ట్యూబర్క్యులోసిస్ గురించి అవగాహన సదస్సు ఇక్కడ నిర్వహించబడుతుందని కలెక్టర్ వివరించారు.

స్వయం సహాయక బృందం సభ్యులు సమీక్షలు, వయోజన విద్య అవగాహన సదస్సులు కూడా ఇక్కడ నిర్వహించ నున్నట్లు చెప్పారు. వీటితో పాటు గర్భధారణ, ప్రసవ సమయంలో శ్రద్ధ తీసుకోవడం, నవజాత శిశువు, శిశు ఆరోగ్య సేవలు ఇక్కడ లభిస్తాయని అన్నారు. బాల్య, వయో పరితుల ఆరోగ్య సంరక్షణ సేవలు, కుటుంబ సంకల్పం, నిరోధక సేవలు మరియు ఇతర ప్రధాన ఆరోగ్య సేవలు, సంక్రామక వ్యాధుల నిర్వహణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, సాధారణ ఆవుట్ పేషెంట్ సేవల్లో భాగంగా తేలికపాటి వ్యాధులు మరియు చిన్న చిన్న వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు.

సంక్రామకేతర వ్యాధుల స్క్రీనింగ్, నివారణ, నియంత్రణ మరియు నిర్వహణ ఉంటుందని, సాధారణ కంటి మరియు చెవి, ముక్కు, గొంతు సమస్యలకు చికిత్స, ప్రాథమిక దంత ఆరోగ్య సంరక్షణ సేవలు, వృద్ధుల మరియు పాలియేటివ్ ఆరోగ్య సేవలు, అతి తీవ్ర గాయాలు, ఇతర అత్యవసర వైద్య సేవలు, మానసిక ఆరోగ్య సమస్యల స్క్రీనింగ్ మరియు ప్రాథమిక నిర్వహణ కూడా ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ సేవలను గిరి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె.విజయ పార్వతీ, వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డా. ఎం.వినోద్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా. టి. జగన్మోహన్ రావు, ఇతర వైద్య సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 26, ఆగస్టు 2023 ||

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు మహబూబాబాద్ సమీపాన పొలాలలో రైతులతో సమావేశమయ్యారు.మహబూబాబాద్ బీఆర్ఎస్ మహాధర్నా ముగిసిన తర్వాత తిరుగు పయనమైన కేటీఆర్ తొర్రూరు రోడ్డులో అమనగల్ వద్ద కొనుగోలు కేంద్రం వద్ద ఆగారు.వడ్ల కొనుగోళ్లు,బోనస్ గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.పొలాల మధ్యన ఉన్న గట్టుపై కూర్చుని రైతులతో అరగంట పాటు ముచ్చటించారు,వారి కష్టనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రభుత్వం లో తమకు రైతుబంధు పడడం లేదని, రుణమాఫీ కాలేదని,బతుకమ్మ చీరలు అందలేదని కేటీఆర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర,ఆయన పెద్దన్న






వద్దిరాజు కిషన్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు కేటీఆర్ వెంట ఉన్నారు.



## ప్రతి రైతు వద్ద నుంచి

# పత్తి కొనుగోలు చేయాలి

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశం

**చిలకలూరిపేట, మహానాడు:**

పల్నాడు జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురంలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. పత్తి కొనుగోలు కేంద్రంలో రైతుల దగ్గర ప్రతి కొనుగోలు ఎలా చేస్తున్నారు అని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతు పత్తి కొనాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రంతో మాట్లాడడం, చంద్రబాబు నాయుడు చొరవతో 15% తేమ ఉన్న కూడా పత్తి కొనుగోలు చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చిందన్నారు. దీనివల్ల రైతులు ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రైతులు మళ్లీ పత్తి వేయాలంటే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్ళు రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. కాటన్ రిలేటెడ్ మిల్లులు అన్ని పూర్తిగా దెబ్బ తిన్నాయి. కనుక కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతులను ఆదుకొని ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# యువతకు పండగే పండగ!

- జనవరిలో 'యువ కెరటాలు'
- మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**మచిలీపట్నం, మహానాడు:**

యువతకు స్ఫూర్తిదాయకంగా 'యువ కెరటాలు' కార్యక్రమం నిర్వహించనున్నట్టు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులతో కలిసి మంత్రి యువ కెరటాలు కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల నిస్తేజంగా ఉన్న యువతను చైతన్యవంతం చేసేందుకు, వారిలో నూతన ఉత్సాహం, ఉత్తేజం కలిగించేందుకు, ఆత్మ స్థైర్యం నింపేందుకు 2025 జనవరి మొదటి వారంలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించనున్నట్టు మంత్రి తెలిపారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా వచ్చే ఫిబ్రవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు.

మచిలీపట్నం పోర్టు పనులు, ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రెండు వారాలకోసారి పోర్టు పనులు సమీక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నగరంలో పెండింగ్ లో ఉన్న రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ యువతలో దాగివున్న సృజనాత్మకత, టాలెంట్ వెలికి తీసి వారిని ఆ దిశగా ప్రోత్సహిస్తే జీవితంలో వారు ఎదగగలరని, ఇందుకు యువ కెరటాలు కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. అనంతరం కృష్ణా తరంగ్ ఇంటర్ కాలేజీయేట్ యూత్ ఫెస్టివల్ బ్రోచర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, ఆర్డీఓ కే స్వాతి, డీఈవో పి వి జె రామారావు, డీఎస్పీ ఎండి అబ్దుల్ సుభాని, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యలో అదానీ ఎందుకు వచ్చాడు?

- తక్కువ ధరతో సెకీతో ప్రభుత్వ ఒప్పందం చరిత్రాత్మకం
- దాని వల్ల ఏటా దాదాపు రూ.4 వేల కోట్లు ఆదా
- అలా 25 ఏళ్లలో దాదాపు లక్ష కోట్లు ప్రభుత్వానికి ఆదా
- సెకీతో చంద్రబాబు 2016లో కొనుగోలు ఒప్పందం
- యూనిట్ పవర్ రూ.4.50 చొప్పున కొనుగో లు
- అదే జగన్ రూ.2.49కే కొనేలా ఒప్పందం
- పవన్‌కళ్యాణ్ ప్రాపకం కోసమే బాలినేని అబద్ధాలు
- తనను మంత్రిని చేశారన్న కనీస విశ్వాసం లేదు
- దారుణంగా దిగజారి బాలినేని మాట్లాడుతున్నారు
- నెల్లూరులో వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**నెల్లూరు, మహానాడు:**

గత కొద్ది రోజులుగా వైఎస్ జగన్ లక్ష్యంగా అదానీపై యూఎస్‌లో చేసిన ఆరోపణలను పట్టుకుని బురద జల్లాలని చూస్తున్నారు. అదానీ కంపెనీ వ్యవహారంలో జగన్ పేరు లేదు. అయినా ఒక రిపోర్టు ఆధారంగా బురద జల్లడం కోసం అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు. యూఎస్‌కు సంబంధించిన హిండెన్‌బర్గ్‌కు, అదానీకి మధ్య జరిగిన విషయాన్ని తెచ్చి.. ఏం సంబంధం లేకుండా మా నాయకులకు ముడిపెట్టి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

వైయస్సార్‌సీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంస్థ 'సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ ఇండియా' (సెకీ)తో మాత్రమే ఒప్పందం చేసుకుంది. అంతేతప్ప, అదానీ కంపెనీతో కాదు. అలాంటప్పుడు అదానీ కంపెనీలకు, జగన్‌గారికి ఏం సంబంధం?. అదానీ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి లావాదేవీలు జరపలేదు.

సెప్టెంబర్ 15, 2021న కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసింది. రూ.2.49కి సోలార్ పవర్ ఇస్తామని ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై క్యాబినెట్‌లో సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్న తర్వాత, అన్ని అంశాల అధ్యయనం కోసం ఎనర్జీ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. నెల రోజుల తర్వాత ఆ కమిటీ నివేదికపై మరోసారి చర్చించిన క్యాబినెట్, రైతులకు 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేలా సెకీ నుంచి పవర్ కొనాలని నిర్ణయించారు.

ఆ మేరకు 6400 మెగావాట్లకు సంబంధించి సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దాన్ని కూడా చంద్రబాబు కోర్టుకెళ్లి అడ్డుకున్నారు. అలా న్యాయ పరమైన చిక్కులు ఏర్పడుతున్న కారణంగా టెండర్ల సమస్య ఉన్న నేపథ్యంలో, ఆ బాధ్యత తామే తీసుకుంటామన్న సెకీ, 2024 సెప్టెంబరులో 3వేల మెగావాట్లు, 2025లో 3వేల మెగావాట్లు, 2026లో మరో 3వేల మెగావాట్లు.. మొత్తం 9వేల మెగావాట్లు ఇస్తామని హామీ ఇస్తూ ఏపీ ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది.

ఒకవేళ వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఆరోజు సెకీతో ఒప్పందం చేసుకోకపోయి ఉంటే, కచ్చితంగా మరో విధంగా విమర్శ చేసేవాళ్లు. రూ.2.49కే యూనిట్ విద్యుత్ ఇస్తామన్నా, ప్రభుత్వం లాలూచీ పడి తీసుకోలేదని రాసే వారు. నరం లేని నాలుకను ఎటైనా తిప్పి మాట్లాడతారు. దాన్ని ఇష్టారీతిన ప్రచారం చేసే మీడియా వారికి ఎలాగూ ఉంది. 2014-19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విద్యుత్ కొనుగోలులో యూనిట్ విద్యుత్‌కు సగటున రూ.5.10 చెల్లించారు. అదే మా ప్రభుత్వ హయాంలో రూ.2.49కే కొనుగోలు చేస్తే, మంచి చేసినట్లా? లేక తప్పు చేసినట్లా?.

సోలార్ పవర్‌కు సంబంధించి 2014 వరకు 11 పీపీఏలు ఉండగా, చంద్రబాబు అయిదేళ్లలో 2400 మెగావాట్లకు సంబంధించి 35 పీపీఏలు చేసుకున్నారు. వాటి విలువ రూ.22,868 కోట్లు . 2014లో యూనిట్ సోలార్ విద్యుత్‌ను దాదాపు రూ.7కు కొనుగోలు చేశారు. 2016లో 1500 మెగావాట్లకు రూ.3.74 నుంచి రూ.4.84 వరకు అగ్రిమెంట్లు జరిగాయి.

సెకీ తక్కువకు ఇస్తామని చెప్పినా వినకుండా అంత భారీ రేట్లకు కొనుగోలు చేశారు. దాని వల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలు (డిస్కమ్‌లు) నాశనం అవుతున్నా, కేంద్రం చెప్పినా పట్టించుకోలేదు. ఇక 2016లో యూనిట్ విద్యుత్ రూ.4.50 చొప్పున 500 మెగావాట్ల కొనుగోలు చేసేలా, సెకీతో ఒప్పందం చేసుకున్నారు. ఇంతకన్నా దౌర్భగ్యం ఎక్కడైనా ఉందా? మా ప్రభుత్వంలో కన్నా రూ.2 చొప్పున ఎక్కువ చెల్లించి కొనడం ఏమిటో?.

2019-20 నాటికి విద్యుత్ కొనుగోలుకు సంబంధించి రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన టారిఫ్‌ల ధర రూ.4.63 నుంచి రూ.5.90 వరకు నిర్ధారించింది. చంద్రబాబు బ్రహ్మాండంగా చేయడం అంటే అధిక ధరలకు కొనుగోలు చేయడమా..

2014-19 మధ్య విద్యుత్ రంగంలో చంద్రబాబు నిర్వాకం చూస్తే.. ఉచిత విద్యుత్‌కు సంబంధించి దాదాపు రూ.8845 కోట్ల బకాయిలు పెట్టాడు. విద్యుత్ ఉత్పత్తిదారులకు సంబంధించి దాదాపు రూ.21,541 కోట్లు బకాయిలు పెట్టాడు. చంద్రబాబు రాకమునుపు రూ.29,552 కోట్లు ఉన్న విద్యుత్ రంగం బకాయిలు ఆయన దిగిపోయే నాటికి రూ.86,215 కోట్లకు చేరాయి. ఇదేనా సమర్థవంతమైన పాలన. ఆయన హయాంలో విద్యుత్ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పడానికి ఈ లెక్కలే ఉదాహరణ.సెకీతో ఒప్పందానికి ముందు యూనిట్ కరెంట్‌కి సంబంధించి రూ.2.49 నుంచి రూ.2.58 వరకు 58 బిడ్లు దాఖలయ్యాయి. అయితే అంత తక్కువ రేటుకు ఏపీ ప్రభుత్వానికి రావడం ఇష్టం లేని చంద్రబాబు, వాటన్నింటినీ కోర్టులను ఆశ్రయించి అడ్డుకున్నారు. చివరకు సెకీతో యూనిట్ పవర్ రూ.4.50కి కొనుగోలు చేసేలా ఒప్పందం చేసుకున్నారు.

రాష్ట్ర చరిత్రలో అతి తక్కువ వ్యయానికి యూనిట్ విద్యుత్ రూ.2.49కి కొనుగోలు ఒక గొప్ప విషయం. అది కూడా ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు మినహాయించి 25 ఏళ్లకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఇవన్నీ పబ్లిక్ డాక్యుమెంట్లు. ఎవరైనా దాచేస్తే దాగేవి కావు. ఆ చరిత్రాత్మక ఒప్పందం వల్ల 25 ఏళ్ల పాటు ఏటా రూ.4వేల కోట్ల చొప్పున 25 ఏళ్లలో లక్ష కోట్లు ఆదా అవుతుంది.

## పవన్ ప్రాపకం కోసమే బాలినేని అబద్ధాలు

సెకీతో ఒప్పందంపై బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారని దాన్ని పెద్ద భూతంలా ప్రచారం చేస్తున్నారు. వైఎస్ జగన్ దయతో ఎమ్మెల్యే అయ్యారు. మంత్రి అయ్యారు. మా జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా పనిచేశారు. ఆయనతో మాకు చాలా చనువుంది. ఇంత దారుణంగా మాట్లాడతారని ఊహించలేదు.

పవన్ కళ్యాన్ దగ్గర మెహర్బానీ కోసం ఈ ఆరోపణలు చేసి ఉంటాడనిపిస్తుంది. వైఎస్ జగన్ గురించి, ఆయన ప్రభుత్వం గురించి మాట్లాడటానికి ఆయనకి ఎలా మనసొప్పిందో ఆయన ఆలోచించుకోవాలి. మంత్రివర్గంలో నిర్ణయాలు ఎజెండాలు ఎలా ఉంటాయో ఆయనకు తెలియకపోవడం విడ్డూరం. టేబుల్ అజెండా కింద మంత్రులు అడిగిన అంశాలను వారి నియోజకవర్గ అంశాలను చేర్చడం మీకు తెలియదా?

అర్థరాత్రి ఫైల్ వచ్చిందని బాలినేని పచ్చిఅబద్ధాలు చెబుతున్నారు. ఆ సమయంలో ఈ%-%ఫైలింగ్ విధానం ఉండగా ఇలా దారుణంగా మాట్లాడటం బాలినేనికి తగదు. ఎవరి దగ్గర నీ స్థాయి పెంచుకోవడానికి మాట్లాడుతున్నావో, ఏ ప్రయోజనాలు ఆశిస్తున్నావో మాకు అనవసరం.. కానీ వాటి కోసం మా నాయకుడి మీద బురద జల్లడం భావ్యం కాదు. తెలుగు ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం నా నియోజకవర్గంలోకి వచ్చింది. దానిపై కేంద్రంతో ఇబ్బందులొస్తే టేబుల్ అజెండా కింద చేర్చి , భూముల కొనుగోలుకు కూడా నిధులు మంజూరు చేయించారు. ఇలాంటివి ప్రతి మంత్రికి ఎదురైన అనుభవాలే. మనం ఏదైనా అడిగితే కాదని లేదన్న సందర్భాలున్నాయా..?

# లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు!

- జగన్ - అదానీ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం రద్దు చేయాలి
- సీఎం చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ

**విజయవాడ, మహానాడు:**

అదానీతో జగన్ మోహన్ రెడ్డి చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం తక్షణం రద్దు చేయాలని, అక్రమ డీల్ తో 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం రూ. 1.50 లక్షల కోట్లు కాబట్టి వెంటనే ఈ డీల్ రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్.షర్మిలా రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె సీఎం చంద్రబాబునాయుడికి ఒక లేఖ రాశారు.

అక్రమ ఒప్పందంతో 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం లక్షా 50 వేల కోట్లు. కాబట్టి వెంటనే డీల్ రద్దు చేయాలి. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో గౌతమ్ అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి గారిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. విద్యుత్ కొనుగోళ్ల విషయంలో లంచాలు తీసుకున్నట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు నిరూపించాయి. స్కీంల కోసం స్కాంలకు పాల్పడినట్టు ఆధారాలు సైతం చూపించాయి.

అదానీకి చెందిన గ్రీన్ ఎనర్జీ కంపెనీతో 2021లో గత వైసీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ద్వారా స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్ అండ్ కోకి రూ.1750కోట్లు నేరుగా లంచాలు ముట్టినట్టు అమెరికా కోర్ట్‌లో తీవ్ర అభియోగాలు ఉన్నాయి. దిగ్గజ వ్యాపారవేత్తగా అదానీ మన దేశం పరువు ప్రపంచం ముంగిట తీస్తే, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర పరువును తీశారు. తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బ తీశారు. లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత నష్టాల్లోకి నెట్టారు. అదానీ, జగన్ మధ్య జరిగిన వ్యాపార లావాదేవీలు మొత్తం రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను దోచుకొనే భారీ కుంభకోణంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అదానీతో గత ప్రభుత్వం 25ఏళ్లకు ఒప్పందం చేసుకుంది. 2021 డిసెంబర్ 1న 7వేల మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఒప్పందాలు జరిగాయని, రాష్ట్రంలో రైతుల కోసం ఈ విద్యుత్ ను వినియోగించ నున్నట్టు అప్పుడు ప్రకటించుకున్నారు. ఇది అత్యంత కారుచౌక అని, విద్యుత్ కొనుగోళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించిన విజయంగా గొప్పలు చెప్పుకున్నారు. కాని అదానీ దగ్గర నుంచి గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ.1.99పైసలకు కొంటుంటే, ఈ రాష్ట్రం

మాత్రం యూనిట్ ధర రూ.2.49పైసలుగా అగ్రిమెంట్ చేసుకున్నారు. గుజరాత్ కంటే 50పైసలు ఎక్కువ పెట్టి కొన్నారు. ఈ ఒప్పందం సమయంలో విద్యుత్ సరఫరాకు అదనపు ఛార్జీల భారం ఉండదని చెప్పారు. కాని తెలిసిన విషయం ఏంటంటే, ట్రాన్స్మిషన్ ఛార్జీలతో పాటూ అదానీ పవర్ రాష్ట్రానికి చేరే సరికి ఇతర ఛార్జీలు కలుపుకొని యూనిట్ ధర 5 రూపాయల కంటే ఎక్కువగా పడు తుంది. ఎక్కువ రేటు పెట్టి సోలార్ పవర్ కొన్నందుకు 25ఏళ్లకు రాష్ట్ర ప్రజలపై పడే భారం అక్షరాల లక్ష కోట్లు. ట్రాన్స్మిషన్ చార్జీల భారం అదనంగా మరో 50వేల కోట్లు. అంటే అదానీతో జగన్ రూ.1750కోట్ల లంచాలకు ఆశపడి చేసుకున్న ఒప్పందానికి రాష్ట్రం నెత్తిన పడే భారం రూ.1.50లక్షల కోట్లు. ఇదంతా అదానీకి దోచిపెట్టే కుట్ర కాకపోతే మరేంటి..? ఈ లక్షా 50వేల కోట్ల రూపాయల దోపిడిలో జగన్ కి ముట్టే వాటాలు ఎంత..? ఇందంతా తేలాల్సిన అవసరం ఉందని ఆమె డిమాండ్ చేశారు. మరికొన్ని విషయాలను ఆ లేఖలో ప్రస్తావించారు.

## డిసెంబర్ 31 నుండి సింగిల్ విండో విధానంలో

# భవన నిర్మాణ అనుమతులు!

- ఇకపై శాఖల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
- భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేస్తూ ఏపీ సర్కార్ కీలక నిర్ణయం
- 15 మీటర్ల ఎత్తు వరకూ నిర్మించే భవనాలకు ప్లాన్ అవసరం లేదు
- టీడీఆర్ అంశాలపై 15 రోజుల్లో పూర్తి స్థాయి సమీక్ష
- అమృత్ 2.0ను రెండేళ్ళలో పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు
- మెప్మా సభ్యుల అభ్యున్నతికి పి-4 విధానంలో తగిన చర్యలు
- రాజధానిలో ఐకానిక్ భవన నిర్మాణాల పనులు త్వరలో మొదలు
- రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



**అమరావతి, మహానాడు:** భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేస్తూ ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలపై వేసిన కమిటీ రిపోర్ట్ కు సీఎం ఆమోద ముద్ర వేశారు. 15 మీటర్ల ఎత్తు వరకూ భవనాల నిర్మాణాల ప్లాన్ లకు మున్సిపల్ శాఖ అనుమతి అవసరం లేదు.రాష్ట్రంలో వచ్చేనెల 31 నుండి వివిధ భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను మరింత సులభతరం చేయడం ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులిచ్చేదుంకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు రాష్ట్ర మున్సిపల్ శాఖపై సమీక్షించారని ఈసమావేశంలో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ కు సంబంధించిన అంశాలపై సియం పలు కీలక సూచనలు చేశారని తెలిపారు.

ముఖ్యంగా భవన నిర్మాణాలకు సంబంధించిన వివిధ అనుమతులను వేగవంతంగా సులభంగా ఇచ్చే అంశంపై మున్సిపల్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న భవన నిర్మాణ అనుమతులు పరిశీలనకై 7 కమిటీలను ఏర్పాటు చేయగా వారు 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి వచ్చి నివేదిక సమర్పించారని మంత్రి నారాయణ వివరించారు. భవన నిర్మాణ అనుమతులకై నిర్మాణదారులు వివిధ శాఖల అనుమతులకై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, అగ్నిమాపక శాఖలతోపాటు గనులు, రైల్వే, విమానాశ్రయ ప్రాంతాల సమీపంలో అయితే ఆయా శాఖల చుట్టూ అనుమతులకై తిరిగడం నెలల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అన్ని అనుమతులు ఒకేచోట సింగిల్ విండో విధానంలో పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖల సర్వర్లను మున్సిపల్ పరిపాలనశాఖ సర్వర్ తో ఇంటిగ్రేట్ చేయనున్నట్టు తెలిపారు. ఈ విధానం వచ్చే నెల 31 నుండి అమలులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి నారాయణ వివరించారు.

లైసెన్డు సర్వేయర్లు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆన్లైన్లో అప్లై చేస్తే అందుకు సంబంధించిన అనుమతులను సకాలంలో మంజూరు చేయనున్నట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ అనుమతులు మంజూరుకు సంబంధించి ఎవరైనా లైసెన్డుడు సర్వేయర్లు అవకతలకు పాల్పడితే అలాంటి వారి లైసెన్సును రద్దు చేయడం తోపాటు వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై ఏర్పాటైన టాస్కుఫోర్సు కూడా ఆన్లైన్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో వివిధ లేఅవుట్లలో ప్రస్తుతం 12 అడుగుల వరకూ స్థలాన్నిరోడ్డుకు కేటాయించాల్సి ఉందని అయితే వివిధ రాష్ట్రాల్లో అది 9 అడుగులుగా ఉందని అదే విధానాన్ని రాష్ట్రంలో కూడా అనుసరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. అదే విధంగా 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణలో నిర్మించే వాణిజ్య భవనాలు, నివాస భవనాలకు సంబంధించి సెల్లార్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. హై రైజ్ భవనాలకు సంబంధించి సెట్ బ్యాక్ ఏరియా ఎంత ఉండాలనే దానిపై కూడా స్పష్టమైన అనుమతులు ఇస్తామని, టీడీఆర్ బాండ్లకు సంబంధించి కూడా సీఎంతో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. దానిపై పూర్తి వివరాలు సేకరించి రావాలని 15 రోజుల్లో మరలా సమీక్షిస్తానని సీఎం చెప్పారని అన్నారు.మెప్మాకు సంబంధించి ప్రస్తుతం సుమారు 28 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని వారి అభ్యున్నతికి పి-4 విధానంలో రానున్న రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో అమృత్ 2.0 ను రెండేళ్ళలో పూర్తి చేయాలని సియం ఆదేశించారని, ఆ ప్రకారం తగిన చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# సోషల్ మీడియాలో మంచిని అనుసరించాలి

- నేను వ్యక్తిగతంగా సోషల్ మీడియా ఫాలోకాను
- చాలా మంది ప్రముఖులు కూడా సోషల్ మీడియాను ఫాలో అవ్వరు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, మహానాడు:**

యువతీయువకులు సోషల్ మీడియాలో ఉన్న చెడు వైపు వెళ్లకుండా మంచిని అనుసరిస్తూ తమ జీవితాలను సన్మార్గంలో తీర్చిదిద్దుకోవాలని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఎస్ఆర్ఆర్, సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాలలో సోమవారం ఏర్పాటు చేసిన సోషల్ మీడియా దుర్వినియోగం, బాధ్యులు కావటంపై అవగాహన కల్పించడం, సైబర్ బెదిరింపు, వాటి ప్రభావంపై అవగాహన పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోషల్ మీడియా దుర్వినియోగంపై యువతలో అవగాహన కల్పించాలన్నారు. ఒక్కోసారి నాకే స్మార్ట్ ఫోన్ ను తీసి పారెయ్యాలనిపిస్తుందన్నారు... మానవ సంబంధాలు చాలా దెబ్బతింటున్నాయన్నారు.. గతంలో కుటుంబమంతా కలిసి ఎంతో ఆనందంగా గడిపేవాళ్లమని, ఇప్పుడు ఎవరి రూముల్లో వారు స్మార్ట్ ఫోన్‌తో ఉండటానికి ఇష్టపడుతున్నామన్నారు.. అంతే కాకుండా మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయన్నారు. మనకు తెలియకుండానే మనం సోషల్ మీడియాకి ఎడిక్ట్ అయిపోతున్నామని హెచ్చరించారు.

ఒకసారి నాకే మా అబ్బాయి గురించి ఫేక్ వార్త రాగా ఆ ప్రయత్నాన్ని నేను గట్టిగా తిప్పికొట్టానన్నారు. అదేవిధంగా ఇటీవల నా నియోజకవర్గంలో రిటైర్డ్ అయిన ఒక నర్సు అకౌంట్ లోంచి దాదాపు రూ. 40 లక్షలు సైబర్ నేరగాళ్లు దోచుకున్నారని, ఏలూరు ఎస్పీ ఆధ్వర్యంలో వేగంగా విచారణ జరుగుతుందన్నారు. యువతీ యువ కులు తప్పు చేసి మీ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.. కుటుంబాల మీదకు తీసుకువచ్చి ఇబ్బందిపడవద్దన్నారు. నేను వ్యక్తిగతంగా సోషల్ మీడియా చూడను, ఫాలోకాను.. కాని చాట్ జీపీటీ ను చూస్తాను.. ఏదైనా సబ్జెక్ట్ కు సంబంధించిన సమాచారం కోసం వాడతానన్నారు. సైబర్ క్రైమ్స్‌పై ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా యువతీయువ కులను కాపాడాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారన్నారు.

రాజకీయాల్లో సోషల్ మీడియా గురించి ఎక్కువగా తెలిసిన వ్యక్తి, ఎంతో దూర దృష్టితో విజనరీ ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అందుకే స్వర్ణాంధ్ర 2047 కు అడుగులు వేస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు ఎక్కువగా సోషల్ మీడియాను




వాడుతున్నారని, మంచి విషయాల కంటే చెడు విషయాలకే సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారన్నారు.

విద్యార్థులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించి వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని, మంచి కోసం సోషల్ మీడియాలోని సమాచారాన్ని వాడుకోవచ్చన్నారు. నాయకులు సోషల్ మీడియా ద్వారా మన ఇళ్లల్లోని మహిళలను వేధింపులకు గురిచేస్తున్నారని ముఖ్యంగా ఇందులో మన చెల్లి, తల్లి కూడా ఉండొచ్చన్నారు. అలాంటి వార్తలను లైక్ చేయడం కాని ఫార్వర్డ్ చేయడం కాని చేయొద్దని, అలా చేసినా నేరాన్ని ప్రోత్సహించినట్టేనన్నారు.

సభా అధ్యక్షురాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేడు సాంకేతిక అనేది అభివృద్ధికి అడ్రస్ గా మారుతుందన్నారు. ఒకసారి గూగుల్ తో కనెక్ట్ అయ్యామంటే ప్రతి మూమెంట్ తెలుసుకోవడం చాలా సులువు అవుతుందన్నారు. సోషల్ మీడియాపై యువతీయువకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్క్ షాపులో కాలేజీయేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, 23 డివిజన్ కార్పొరేట్ వి.రాజేశ్వరి, తిరుమలేశ్వరి, చేకూరి శ్రీపతిరావు, డాక్టర్ టీడీ విమల, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

09

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 26, ఆగస్టు 2023 ||






## పుష్ప 2 చెన్నై వైల్డ్ ఫైర్

సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న భారీ బడ్జెట్ చిత్రం పుష్ప 2. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా రష్మిక మందన్న కథానాయకగా 2021లో ప్రేక్షకులు ముందుకు వచ్చి ఎంతో పెద్ద విజయం సాధించిన 'పుష్ప ది రైజ్' సినిమాకు సీక్వెల్ గా 'పుష్ప ది రూల్' రానుంది. సుమారు మూడు సంవత్సరాల తర్వాత రానున్న ఈ సీక్వెల్ పై ప్రేక్షకులకు, అభిమానులకు భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టీజర్ అలాగే పాటలు ఎంతో బజ్ తెప్పించాయి. ఇటీవలే పాట్నాలో ట్రైలర్ లంచ్ చేయడం జరిగింది. దేశంలోనే అతిపెద్ద ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గా సుమారు మూడు లక్షల మందికి పైగా హాజరవుతూ ఈవెంట్ నిలిచింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ... "ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారం. తమిళ ప్రజలందరికీ నా నమస్కారాలు. జీవితంలో నేను మర్చిపోలేని రోజుగా ఈరోజును నేను గుర్తుపెట్టుకుంటాను. నేను సుమారు 20 ఏళ్లుగా సినిమా చేస్తున్నాను. సినిమాలకు ప్రమోషన్లు చేస్తుంటాము. ప్రత్యేకంగా పుష్పాకు అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ రావడంతో దేశంలో తిరుగుతూ ప్రమోషన్ చేస్తున్నాము. ఎక్కడికి వెళ్ళినా కూడా చెన్నైకి వచ్చినప్పుడు వచ్చే ఫీల్ వేరు. చెన్నై తో నాకు ఒక ఎమోషనల్ అటాచ్మెంట్ ఉంటుంది. నా తొలి 20 ఏళ్ల జీవితాన్ని చెన్నైలో నేను గడిపాను. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటున్నారా, ఫైర్ అనుకుంటున్నారా, వైల్డ్ ఫైర్'. డిసెంబర్ 5తేదీన ప్రపంచవ్యాప్తంగా మీ ముందుకు రాబోతున్నాను. నా జీవితంలో అంత వైల్డ్ గా ఇంకా ఎప్పుడు పని చేసి ఉండను. అలాగే ఇక్కడికి వచ్చినటువంటి ప్రతి ఒక్క అతిధికి పేరుపేరునా నా ధన్యవాదాలు. నేను ఎంతగానో ఇష్టపడి చెన్నైలో ఈ ఫంక్షన్ పెట్టాలని అనుకున్నాను. నేను ఇప్పుడు కచ్చితంగా తమిళ్ లోనే మాట్లాడడానికి కారణం ఏంటంటే నేను ఈ మట్టికి ఇచ్చే గౌరవం అది. నేను దుబాయ్ కి వెళ్ళినప్పుడు అరబిక్ లో మాట్లాడాలి, కేరళ వెళ్ళినప్పుడు మలయాళంలో మాట్లాడాలి, హిందీ రాష్ట్రాలకు వెళ్ళినప్పుడు హిందీలో మాట్లాడాలి, తెలుగు రాష్ట్రాల్లో ఉన్నప్పుడు తెలుగులో మాట్లాడాలి అనుకుంటాను. అది నేను ఆ నేలకి ఇచ్చే గౌరవంగా భావిస్తాను. మైత్రి మూవీస్ వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమాను మీరు కాకుండా ఇంకా ఎవరు చేయగలిగే వారు కాదు. మమ్మల్ని ఇంతగా నమ్మి సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్స్. నా చిన్ననాటి స్నేహితుడు దేవిశ్రీ ప్రసాద్ మంచి ప్రత్యేకంగా చెప్పాలి. నాకు ఎన్నో సినిమాలలో ఎంతో మంచి హిట్స్ ఇచ్చాడు. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి టెక్నీషియన్ కి చాలా థ్యాంక్స్ చెప్తున్నాను. నాతో ఈ సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకున్న ప్రతి నటీనటులకు నన్ను కృతజ్ఞుణ్ణి. అలాగే ప్రత్యేకంగా రష్మిక గురించి చెప్పాలి. గత నాలుగు సంవత్సరాలుగా నాతో ఈ సినిమా కోసం పని చేస్తూ నన్ను ఇంతగా సపోర్ట్ చేసినందుకు రష్మికకు థాంక్స్. అలాగే స్పెషల్ గెస్ట్ సాంగ్ చేసిన శ్రీలీల చాలా కష్టపడే మనిషి. ఈ చిత్రంలో సాంగ్ డాన్స్ చాలా బాగా చేసింది. అది మీరు స్క్రీన్పై చూస్తే అర్థమవుతుంది. ఏజిఎస్ ఎంటర్టైన్మెంట్స్ కు నా ప్రత్యేక ధన్యవాదాలు. తమిళనాడులో ఈ సినిమాను మీరు డిస్ట్రిబ్యూట్ చేయడం ఎంతో సంతోషకరంగా ఉంది.

నేను ఇద్దరి గురించి ఖచ్చితంగా మాట్లాడాలి. చిన్నపాటి తప్పులు ఉన్నా కూడా నాకు ఇష్టం ఉండదు. ఎందుకంటే నేను భాషను గౌరవించే వ్యక్తిని. నన్ను మీరు క్షమిస్తారని అనుకుంటున్నాను. ఎందుకంటే మీరు ఏంటో నాకు తెలుసు. అలాగే మీ అంత మంచి యాంకర్ ను నేను ఇంతవరకు చూడలేదు. చాలా బాగా ఈవెంట్ ను హోస్ట్ చేశారు. మీ ప్రేమకు, మీ అభిమానానికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు ఈ నేలకు మరొకసారి నా ధన్యవాదాలు" అన్నారు.

## 'రాబిన్‌హుడ్' ఫస్ట్ సింగిల్

హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇటివలే రిలీజ్ చేసిన అడ్వెంచర్ అండ్ హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రేజీ హై-బడ్జెట్ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. మేకర్స్ 'రాబిన్‌హుడ్' మ్యూజికల్ ప్రమోషన్స్ ని ప్రారంభించబోతున్నారు.

ఫస్ట్ సింగిల్ వన్ మోర్ టైం సాంగ్ ని నవంబర్ 26న రిలీజ్ చేస్తున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నితిన్, శ్రీలీల వైబ్రెంట్ అండ్ స్టయిలీష్ లుక్ లో కనిపించారు. పోస్టర్ లో డైనమిక్ డ్యాన్స్ మూమెంట్ వెరీ ఎట్రాక్టివ్ గా వుంది. ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.

## ఉజ్జయినిలో 'కన్నప్ప'

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భారీ ఎత్తున 'కన్నప్ప' మూవీ రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.

కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్న సంగతి తెలిసిందే. కన్నప్ప రిలీజ్ అయ్యేలోపు ఈ పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటామని విష్ణు మంచు చెప్పారు.

ఈ క్రమంలో ఉజ్జయినీ మహాకాళేశ్వర్ దేవాలయంలో కన్నప్ప రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప మూవీని 25 ఏప్రిల్, 2025న భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు.

ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రానికి హాలీవుడ్ టెక్నీషియన్లు పని చేశారు.





## 'మిస్టర్ మాణిక్యం'గా సముద్రఖని ఫస్ట్ లుక్

దర్శకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించుకున్న సముద్రఖని, ఇప్పుడు నటుడిగా కూడా అన్ని భాషల ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకుంటున్నారు. 'అల వైకుంఠపురములో', 'క్రాక్' నుంచి మొదలు పెడితే 'హనుమాన్' వరకు ప్రతి సినిమాలోనూ తాను ధరించిన పాత్రలకు నూటికి నూరు శాతం న్యాయం చేశారు. తాను ధరించిన పాత్రల ద్వారా తెలుగువారికి చేరువైన సముద్రఖని ఇప్పుడు 'మిస్టర్ మాణిక్యం' ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సముద్రఖని ప్రధాన పాత్రలో నంద పెరియసామి దర్శకత్వంలో జీపీ రేఖా రవి కుమార్, చింతా గోపాలకృష్ణా రెడ్డి, రాజా సెంథిల్ ఈ 'మిస్టర్ మాణిక్యం' చిత్రాన్ని నిర్మించారు. 'సీతారామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం సమకూర్చారు. డిసెంబర్ 28న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఏషియన్ సునీల్ నారంగ్ చేతుల మీదుగా సినిమా ఫస్ట్ లుక్ %c% రిలీజ్ డేట్ పోస్టర్ ఆదివారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ యూనిట్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, "నిర్మాతల్లో ఒకరైన రవి నాకు ఎంతోకాలం నుంచి మంచి స్నేహితుడు. అతను నిర్మించిన మొదటి సినిమా 'మిస్టర్ మాణిక్యం' ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు.

మచ్ అవైటెడ్ క్రేజీ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' మేకర్స్ రీసెంట్ గా అనౌన్స్ చేసినట్లుగా జనవరి 14న సంక్రాంతికి విడుదల కానుంది. విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్‌లో ఈ చిత్రం రూపొందుతోంది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు ముందే హ్యూజ్ బజ్‌ని సృష్టిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం షూటింగ్ చివరి దశలో ఉంది, టీం ప్రస్తుతం వెంకటేష్, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ పాత్ర పోషించిన మీనాక్షి చౌదరిపై ఒక బ్యూటీఫుల్ సాంగ్ ని చిత్రీకరిస్తోంది. డెహ్రాడూన్, ముస్సోరి, రిషికేశ్‌లోని అద్భుతమైన లొకేషన్లలో ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. భాను మాస్టర్ ఈ పాట కొరియోగ్రఫీని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో యూనిట్ ఈ పాటను మాత్రమే చిత్రీకరిస్తోంది.

## రిషికేశ్‌లో వెంకటేష్, మీనాక్షి



## రామ్ పోతినేని మైత్రీ మూవీ మేకర్స్ సినిమాతో
## సంగీత ద్వయం వివేక్ - మెర్విన్

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ప్రతిభావంతులను పరిచయం చేసే విషయంలో ఉస్తాద్ రామ్ పోతినేని ఎప్పుడూ ముందుంటారు. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా అంతే. ప్రతిభ పట్టం కడుతూ కొత్తవారికి స్వాగతం పలుకుతుంది. రామ్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై మహేష్ బాబు పి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమాతో తెలుగు పరిశ్రమకు కొత్త సంగీత దర్శకులను పరిచయం చేస్తున్నారు. చిత్రానికి టాలెంటెడ్ అండ్ కోలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్ - మెర్విన్ సంగీతం అందించనున్నట్లు ఈ రోజు తెలిపారు. ఈ సంచలన సంగీత ద్వయానికి రామ్ సోషల్ మీడియా ద్వారా స్వాగతం పలికారు. "తెలుగు తెరపై సరికొత్త సంగీత సంచలనానికి స్వాగతం" అని రామ్ ట్వీట్ చేశారు. వివేక్ శివ, మెర్విన్ సాల్మన్... ఇద్దరూ కలిసి వివేక్ - మెర్విన్ పేరుతో మ్యూజిక్ చేయడం మొదలు పెట్టారు. తమిళంలో తొలి సినిమా 'పడా క్రిత్'తో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే... వాళ్లిద్దరూ సంగీతం అందించిన ప్రయివేట్ మ్యూజిక్ ఆల్బమ్ సాంగ్ 'ఒర్థాదా...', 'పక్కం నీయుమ్ ఇల్లై...' చార్ట్ బస్టర్లుగా నిలిచాయి. ధనుష్ హీరోగా నటించిన 'పటాస్' చిత్రానికి సంగీతం అందించారు. ఆ సినిమాలోని 'చిల్ బ్రో...' సాంగ్, ఇంకా ప్రభుదేవా 'గులేబకావలి'లోని గులేబా సాంగ్, కార్తీ 'సుల్తాన్' సినిమాలోని సాంగ్స్... ఇలా వివేక్ - మెర్విన్ సూపర్ డూపర్ హిట్ పాటలకు మ్యూజిక్ అందించారు.



## మంగ్లీకి అరుదైన గౌరవం

తెలుగు వారికి మంగ్లీ పేరుకు పెద్దగా పరిచయం అక్కర్లేదు.. సింగర్ గా బాగా పాపులర్ అయ్యింది.. తన ప్రత్యేకమైన గొంతుతో అందరిని ఆకట్టుకుంటుంది. ముందు ప్రైవేట్ సాంగ్స్ తో మొదలుపెట్టిన ఇప్పుడు ఒక రకంగా చెప్పాలంటే తెలుగు సినీ ఇండస్ట్రీలో మంగ్లీ హవా సాగుతోంది. ఫోక్, డివోషనల్, ఐటెం సాంగ్స్ కి ఆమె పెట్టింది పేరు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా ప్రతి సాంగ్ లో తన మార్క్ చూపిస్తుంది.. సింగర్ అయ్యాక వరుస ఆఫర్స్ తో స్టార్ సింగర్ అయింది. ఇక మంగ్లీకి సొంతగా యూట్యూబ్ ఛానల్ ఉంది.



అందులో రకరకాల పాటలను పాడుతూ క్రేజ్ సొంతం చేసుకుంది.. గత కొన్నేళ్లుగా మంగ్లీ టాలీవుడ్ లో సత్తా చాటుతుంది. జార్జి రెడ్డి మూవీలోని రాయల్ ఎన్ఫీల్డ్ సాంగ్ మంగ్లీకి మంచి పేరు తెచ్చింది. అలవైకుంఠపురములో రాములో రాములా, లవ్ స్టోరీ చిత్రంలోని సారంగదరియాతో పాటు అనేక సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆమె తో పాడించిన పాటలు జనాలను తెగ ఆకట్టుకుంటున్నాయి.. దాంతో సినీ దర్శకులు ఆమెతో పాట పాడించాలని ఫిక్స్ అవుతున్నారు. సంగీత ప్రపంచంలో ఆమె అందుకున్న విజయాలకు గాను ఇటీవలే సంగీత నాటక అకాడమీ నుంచి 'ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్' యువ పురస్కారానికి ఎంపికైంది.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్

మంగళవారం 26, ఆగస్టు 2023

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,70,650

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో

